నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
సోమవారం 7, ఆగష్టు 2023 16 పేజీలు



# యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహా స్వామి వారి ఆలయంలో భక్తుల రద్దీ



16లో...




## అయోమయంలో

# 'దళిత బంధు' దరఖాస్తుదారులు

ప్రభాతవార్త-నల్లగొండ : రాష్ట్ర ప్రభుత్వం దళితుల సంక్షేమానికి ప్రవేశపెట్టిన దళితబంధు పథకంలో మొదటి విడత యూనిట్లను గ్రౌండింగ్ చేసిన ప్రభుత్వం రెండో విడత దరఖాస్తుల స్వీకరణకు పచ్చజెండా ఊపింది. రెండో విడతలో నియోజకవర్గానికి 1100యూనిట్లు మంజూరు చేస్తూ, ఒక్కో యూనిట్‌కు రూ.10లక్షలు అందించాలని నిర్ణయించింది. నల్లగొండ జిల్లాలో ఏడు నియోజకవర్గాల పరిధిలోని దళితుకుల 7700యూనిట్లు మంజూరయ్యే అవకాశాలున్నాయి.

2లో...



# ఆగిపోయిన ప్రజాగళం

- తెలంగాణ మలిదశ ఉద్యమంలో జిల్లాలో పాల్గొన్న గద్దర్
- మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్రకు వచ్చిన గద్దర్
- ఉద్యమాల్లో అలుపెరగని పోరాట యోధుడు గద్దర్
- నివాళులర్పించి సంతాపం తెలిపిన నాయకులు

ప్రభాతవార్త, సూర్యాపేట

అలుపెరగని పోరాట యోధుడు. మాటనే పాటగా మలిచిన ప్రజా కవి. విప్లవోద్యమంలో చురుకైన పాత్ర పోషించారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో పోషించిన పాత్ర మరువలేనిది. సృజనాత్మకమైన చైతన్యానికి స్ఫూర్తి. పాటలతో ప్రజలకు చేరువ అయిన ప్రజా యుద్ధనౌక. గళంతో, పాటలతో ఉద్యమానికి ఊపిరి తెచ్చారు. తెలంగాణ ఉద్యమ యుద్ధ నౌక. ప్రజా గాయకుడు. పాటలతోనే గుర్తింపు పొందిన కవి. మా భూమి సినిమాతో తెలుగు సినిమా రంగంలో అడుగు పెట్టాడు. సుదీర్ఘ కాలం ఉద్యమాల్లో పాల్గొని ప్రజలను చైతన్యపరుస్తూ తెలంగాణ ఉద్యమంలో తనదైన ముద్ర వేసుకుని అందరి ప్రశంసలు, మన్ననలను, హృదయాలను చూరగొన్న ప్రజా గళం ఒక్కసారిగా ఆగిపోయింది. జన గళం మూగబోయింది. ప్రజా యుద్ధనౌక గుమ్మడి విఠల్‌రావు(గద్దర్) మరణవార్త ఒక్కసారిగా తెలంగాణ ప్రజలను షాక్‌కు

2లో...



# కన్నెర్ర చేసిన కండ్ల కలక..

- అంటువ్యాధిగా ఒకరిని మరొకరికి వ్యాప్తి
- విచ్చలవిడిగా పుట్టుకొస్తున్న బ్యాక్టీరియా, వైరస్‌లు
- పాఠశాలలు, హాస్టళ్లలోని విద్యార్థులపై ఎక్కువ ప్రభావం
- ఆందోళన చెందుతున్న ప్రజలు

మునుగోడు, ప్రభాతవార్త : మానవునిలో కళ్లు, చెవులు, ముక్కు, నాలుక, చర్మం అని మనిషి శరీరం ఐదు జ్ఞానేంద్రియాలు, ఐదు కర్మేంద్రి యాలో కలిసి మనసు అధీనంలో పని చేస్తుంటాయి. ఈ ఇంద్రియాలన్నీ బాహ్య ప్రపంచంతో అనుబంధం కలిగి విషయాలను మనుస్సుకు అందిస్తుంటాయి. జ్ఞానేంద్రియాలు నయనం ప్రధానం అని పెద్దలు తరతరాలుగా సామె తగా చెపుతున్న నిజాలు తెలిసినవే. గత వారం రోజుల క్రితం వర్షాల, వరదల కారణంగా వ్యర్థాలతో బ్యాక్టీరియా,వైరస్‌లు ప్రబలించి రసాయనిక వ్యర్థాలతో కలుషితమై వాతావరణ మార్పులు చెంది విష వాయువులు విరజిమ్ముతూ ఆ జ్ఞానేంద్రియాలలో అతి ముఖ్యమైన కన్నుపై నేడు ప్రభావం

# బీర్ల అయిలయ్య కబడ్దార్ ...!

- నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడు ..
- దళిత బంధులో లంచం తీసుకున్నామని నిరూపించు
- నేను తడిబట్టలతో ఏ దేవుడి ముందుకన్నా వచ్చి క్షమాపణ కోరుతా ..?
- ఒక భూకబ్జాదారుడి మాటలు విని తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్నారు..
- బీర్ల అయిలయ్య దమ్ముంటే నా సవాళ్ స్వీకరించూ ..
- ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి



16లో...

# ఆగిపోయిన ప్రజా గళం

మొదటి పేజీ తరువవాయి

గురి చేసింది. ఆయన మరణం ఎవరూ నమ్మని పరిస్థితి. జీర్ణించుకోలేకపోతున్నారు. భవిష్యత్‌లో తెలంగాణ ఉద్యమాలు మరింత ముందుకు సాగాలంటే ఆయన లేని లోటు కొట్టొచ్చినట్లు కనిపిస్తుందని పలు పార్టీల నాయకులు, కళాకారులు అంటున్నారు. ఎక్కడా కూడా రాజీ పడకుండా తనదైన శైలిలో పాటలతో జనాన్ని ఉర్రూతలూగించి ప్రజా ఉద్యమాలను ముందుకు నడిపిన గద్దర్ అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు. 2011 నుండి 2014 వరకు తెలంగాణ మలిదశ ఉద్యమంలో సూర్యాపేట జిల్లాతో ఆయనకు ఎంతో అనుబధముంది. ఉద ్యమ సమయంలో సూర్యాపేట, కోదాడలో నిర్వహించిన సభలు, ఆందోళన కార్యక్రమాల్లో గద్దర్ పాల్గొని పాటలతో ప్రజలను చైతన్యపరిచారు. అమ్మా తెలంగాణమా, పొడుసు ్తన్న పొద్దు మీద వంటి పాటలతో తెలంగాణ ప్రజలను ఉర్రూతలూగించారు. సదరు పాటలు విన్న ప్రతి ఒక్కరు ఉద్యమాల బాట పట్టారు. తెలంగాణను సాధించుకొని తీరాలనే పట్టుదల ప్రజల్లో కల్పించేందుకు గద్దర్ చేసిన కృషి వెలకట్టలేనిది. 1997, ఏప్రిల్ 6న గద్దర్‌పై హత్యాయత్నం జరిగినప్పటికీ గళాన్ని, పాటను ఆపకుండా ముందుకు సాగారు. ఉద్యమాల వైపు ప్రజలు మళ్లే విధంగా చైతన్యపరిచారు. నకిలీ ఎన్‌కౌంటర్‌లను సైతం ఆయన వ్యతిరేకించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కారంచేడులో దళితులపై జరిగిన దాడులను తీవ్రంగా ఖండించారు. జన నాట్య మండలి వ్యవస్థాపకుల్లో గద్దర్ ఒకరు. ప్రజల మనిషి అనిపించుకునేందుకు ప్రజా పార్టీని ఏర్పాటు చేశారు. ఎక్కడ ఏ పార్టీ సమావేశాలు జరిగినా వాటిల్లో పాల్గొనే వారు. ప్రజా పార్టీ ఉద్దేశ్యాన్ని తెలియజేశారు. అందులో భాగంగానే ఈ ఏడాది జూలై మాసంలో సూర్యాపేట జిల్లా మోతె మండలంలో సీఎల్పీ నేత మల్లు భట్టివిక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో సైతం గద్దర్ పాల్గొని మాట్లాడారు. ఎంతో ఉత్సాహంగా పాదయాత్రలో పాల్గొని పాటలు, నృత్యాలతో ప్రజలను చైతన్యపరిచిన విషయాన్ని మర్చిపోక ముందే ఆయన మృతి చెందిన వార్త విని జిల్లా ప్రజలు అవాక్కయ్యారు. నంది అవార్డు వచ్చినప్పటికీ తిరస్కరించిన అభ్యుదయవాది గద్దర్. ఒరేయ్ రిక్షా సినిమాలోని మల్లె తీగకు పందిరివోలే పాటకు నంది అవార్డు వచ్చినప్పటికీ స్వీకరించలేదు. అణగారిన ప్రజల గొంతుక మూగబోవడంతో పలు రాజకీయ పక్షాల నాయకులు ఆదివారం గద్దర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి సంతాపం తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ పిలుపు మేరకు జిల్లాలోని పలు మండలాల్లో కాంగ్రెస్ శ్రేణులు



గద్దర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన చేపట్టిన ఉద్యమాలను గుర్తు చేసుకున్నారు. గద్దర్ మృతి తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. ఆయన మరణం తీరని లోటన్నారు. అది ఎవరితో పూడ్చలేమన్నారు. గద్దర్ ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ గద్దర్ మృతికి సంతాపం ప్రకటించారు. గాన కవి గళం, పాటలతో అందరినీ ఏకం చేసిన ప్రజా కవి గద్దర్ అన్నారు. సుదీర్ఘ ప్రయాణంలో ఎన్నో నష్టాలను, ఇబ్బందులను అధిగమించి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి అనుకున్న లక్ష్యాన్ని సాధించారన్నారు. ప్రజా వాగ్గేయకారుడు, ప్రపంచంలోనే ప్రసిద్ధిగాంచిన పాప్ సింగర్ గద్దర్ అన్నారు. ఆయన మృతి తీరని లోటని సాహసోపేతంగా ఉద్యమాలను నిర్మించి ముందుకు సాగారన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి, జిల్లా సిపిఎం కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డిలు మాట్లాడుతూ వామపక్ష, కమ్యూనిస్టు, సామాజిక పోరాటాలకు ఆయన మృతి తీరని లోటన్నారు. పాటలతో ప్రభుత్వాలను సైతం ప్రశ్నించిన ధైర్యశాలి అన్నారు. అదే విధంగా పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు మాట్లాడుతూ గద్దర్ అడుగుల నుండి, గజ్జెల చప్పుడు నుండి ఎంతో మంది కళాకారులు తయారయ్యారన్నారు. చైతన్య స్ఫూర్తికి మారు పేరు అన్నారు. వెన్నులో ఒక తుపాకి గుండు ఉన్నప్పటికీ పాటలను తూటాగా ఉపయోగించారని, అంత శక్తివంతుడు, ధైర్యశాలి మరొకరు ఉండరన్నారు. ఆయన లోటు పూడ్చలేమంటూ ఆవేదన వ్యక్తం చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని శ్రీ లక్ష్మీనర్సింహస్వామి పుణ్యక్షేత్రాన్ని గద్దర్ సందర్శించిన విషయాన్ని గుర్తు చేసుకుంటున్నారు. తెలుగు రాష్ట్రాల్లోని పలు పుణ్యక్షేత్రాలను కూడా ఆయన సందర్శించారు. అదే విధంగా గద్దర్ మృతి పట్ల సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ంలో నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మృతి తీరని లోటన్నారు. సూర్యాపేట విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు కూడా సంతాపం తెలిపి నివాళులర్పించారు. దొరల పెత్తనానికి చరమగీతం పాడిన విప్లవ శంఖం గద్దర్ అని అన్నారు.

# కన్నెర్ర చేసిన కండ్ల కలక

మొదటి పేజీ తరువాయి

చూపుతుంది. మానవుని కన్ను జీవులన్నింటిలోకెల్లా సరళమైన కళ్లు సూక్ష్మ జీవులలో ఉంటాయి. ఇవి పరిసరాలలో కాంతిని ఉనికిని గుర్తించి వెలుగు చీకట్ల మధ్య భేదాన్ని మాత్రమే తెలియజేస్తాయి. వీటి ఆధారంగా జీవ వలయాలు నిర్ధేశించబడతాయి. కిష్టమైన జీవులల్లోని కళ్లు రెటీనాలోని కణాల ద్వారా సమాచారం మెదడుకు చేరవేస్తుంది. అటువంటి అతి ముఖ ్యమైన కండ్లనే కండ్ల కలకతో కన్నెర్ర చేసింది. ఈ కండ్ల కలక రెండు కళ్లపై ప్రబావితం చేసి కంటి స ంక్రమణ ఒకరి నుండి మరొకరికి అంటువ్యాధిగా వ్యాప్తి చెందటానికి దారి తీస్తుంది. గ్రామాలలో ప్రధానంగా పారిశుద్ధ్య పనులు ఎక్కడివక్కడే ఆగిపోవడంతో మురికి కాలువలపై నిల్వ ఉన్న బ్యాక్టీరియా వైరస్‌లను ఈగలు, దోమలు మండలవ్యాప్తంగా అన్నిగ్రామాలను మోసుకెళుతూ కండ్ల కలకను వ్యాప్తి చేస్తున్నాయి. నేటి వరకు ప్రభుత ్వ ఆస్పత్రిలో 54 కేసులు, ప్రైవేట్ ఆస్పత్రుల్లో దాదాపు 100పైగా కేసులు నమోదయ్యాయని అంచనా. ముఖ్యంగా ప్రభుత ్వ, ప్రైవేట్ పాఠశాలలు, గురుకల సంక్షేమ హాస్టళ్లలోని విద్యార్థులు ఒకరి నుండి మరొకరికి తొందరగా వ్యాప్తి చెందుతుంది. చిన్న పెద్ద తేడా లేకుండా కండ్ల సమస ్యలతో ఇబ్బంది పడుతున్నారు. కండ్ల కలక రావడం దీని ప్రారంభ లక్షణాలు. బ్యా క్టీరియా బయట పడిన 5రోజుల నుండి 12 రోజులలో కనబడతాయి. వీటిలో తేలికపాటి దురద, కళ్లు, కనురెప్పల చికాకు, కళ్ల నుండి నీరుకారడం, కళ్లు ఎర్రగా కావడం, తెరవలేకపోవడం, కళ్లల్లో నొపి ్ప, మసకగా కనపడటం,కార్నియా దెబ్బతినడం వంటివి జరుగుతాయి. ఇది కార్నియల్ పూతల అభివృద్ధికి, దృష్టి నష్టానికి దారితీసు ్తంది. అంటువ్యాధులు, మచ్చలు, అంధత్వ సమస ్యలకు దారి తీస్తాయని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. అయితే మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలోని వైదు ్యలు సయిద్ అజార్ హైమద్ ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని జాగ్రత్తలు పాటిస్తే చాలు కండ్ల కలక నివారించవచ్చని భరోసానిస్తున్నారు.

**నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు..**

1. కండ్లు ఎర్రగా మారి మంటలు మండుతున్నట్లయితే వెంటనే ప్రభుత్వ ఆరోగ ్యకేంద్రంలోని డాక్టర్స్‌ను సంప్రదించాలి.
2. కండ్ల కలక వచ్చిన వ్యక్తులు వెంటనే నల్లని అద్దాలు వాడాలి.
3. పాఠశాలల్లో, వసతి గృహాలలో ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో, మనచుట్టూ ఉన్న వారిలో ఎవరైనా కండ్లకలకతో బాధపడుతున్నట్లయితే వారికి కొంచెం దూరంగా ఉండాలి.
4. ఈ వ్యాధితో బాదపడుతున్న వ్యక్తులు వాడిన వస్తువులు, టవల్స్, సబ్బులు, పిల్లోస్ తాకడం, లేదా వాడటం చేయకూడదు.
5. తరుచు చేతులను సుబ్బుతో కడుక్కొని శుభ్రంగా ఉంచుకోవాలి
6. ఈ వా ్యధి తగ్గేవరకు ఇంటిలో నుండి బయటకు వెళ్లకపోవడం మంచిది.
7. మన చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి.

# అయోమయంలో 'దళిత బంధు' దరఖాస్తుదారులు

మొదటి పేజీ తరువాయి

దరఖాస్తులను ఎవరికి సమర్పించాలి. విధివిధానాలు ఏవి? అని ఐడివోసిలోని ఈడి ఎస్సి కార్పోరేషన్ కార్యాలయం చుట్టూ లబ్ధిదారులు తిరుగుతున్నా సమాధానం దొరకడం లేదు. ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు దరఖాస్తులు స్వీకరించారన్న అంశాన్ని కొంతమంది యువకులు అధికారుల దృష్టికి తీసుకొచ్చినా..తమకు ఎలాంటి ఆదేశాలు రాలేదని వారంటున్నారు. ప్రకటన వెలువడినప్పటి నుంచి ఇప్పటివరకు దళిత బంధు కోసం ఎవరికి దరఖాస్తులు చేసుకోవాలో అర్థంకాక లబ్ధిదారులు అయోమయానికి గురవుతున్నారు. మొదటి విడతలో స్థానిక ఎంఎల్‌ఏలు సిఫార్సు చేసిన వారికి మాత్రమే యూనిట్లు దక్కాయనే ఆరోపణలు వినిపించాయి. పైగా యూనిట్‌కు రూ.లక్ష వరకు వసూలు చేశారనే ఆరోపణలు వినిపించాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఎంపిక బాధ్యతలను కలెక్టర్లకు అప్పగించింది. ఇంతవరకు సజావుగానే ఉన్నా దరఖాస్తుల అంశంపై కచ్చితత్వం కనిపించడం లేదని దళిత సంఘాలు అంటున్నాయి.

**కలెక్టర్లకు ఆదేశాలు...**

రెండో విడత దళితబంధు పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కలెక్టర్లను ఆదేశించింది. అయితే స్థానిక ఎంఎల్‌ఏల సిఫార్సు లేకుండా స్వతంత్రంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తారా అనే విషయంలో అనుమానాలున్నాయి. దీనిపై అధికార వర్గాల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఈకారణంగానే దరఖాస్తుల స్వీకరణ జాప్యం జరుగుతోందని దళితులు అంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో లబ్ధిదారుల ఎంపిక గతంలో మాదిరిగానే ఎంఎల్‌ఏలను భాగస్వామ్యులను చేయాలని ప్రభుత్వం భావిసో ్తందని సమాచారం.

**మార్గదరకాలు జారీ కాలేదు..**

దళితబంధు దరఖాస్తులపై ఇంతవరకు ఎలాంటి మార్గదర్శకాలు జారీ కాలేదు. ఈకారణంగానే దరఖాస్తులు స్వీకరించడం లేదు. ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు జారీ చేసిన వెంటనే దరఖాస్తుల స్వీకరణ అంశంపై స్పష్టత వస్తుందని సంబంధిత శాఖాధికారులు అంటున్నారు.

# రోడ్డు ప్రమాదంలో లైన్‌మెన్ మృతి

## చికిత్సకోసం పోలీస్ వాహనంలో

## తరలించిన ఎస్ఐ వెంకటరెడ్డి



గరిడేపల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త : గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామ శివారులో పెట్రోల్‌బంకు సమీపంలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ట్రాన్స్‌కోలో పనిచేస్తున్న లైన్‌మెన్ మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే గరిడేపల్లికి చెందిన రాము అనే లైన్‌మెన్ మఠంపల్లి మండలం చౌటపల్లిలో పనిచేస్తున్నాడు. విధులు ముగించికుని గరిడేపల్లికి మోటార్ సైకిల్‌పై వస్తున్న సమయంలో కీతవారిగూడెం గ్రామం శివారులో ట్రాక్టర్‌ను ఢీకొనడంతో రాముకి తీవ్రగాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన విషయం తెలిసిన వెంటనే గరిడేపల్లి ఎస్ ఐ వెంకటరెడ్డి హుటాహుటిన సంఘటన స్థలానికి వెళ్లి గాయపడిన వ్యక్తిని 108 వాహనం ద్వారా ఆసుపత్రికి తరలించేందుకు ప్ర యత్నించగా 108 వాహనం ఆలస్యం కావడంతో ఎస్ఐ వెంకటరెడ్డి వెంటనే తీవ్రంగా గాయపడిన రాముని పోలీస్ వాహనంలో ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన వెంటనే స్పందించి వచ్చిన ఎస్ఐ స్పందించిన తీరు పట్ల గ్రామస్తులు అభినందించారు. అయిన ప్పటికి గాయపడిన రాము మృతి చెందాడు. చనిపోయిన రాముకు భార్య, కుమారుడు ఉన్నారు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# కార్యకర్తలతో కలిసి పచ్చదనం పరిశుభ్రత

నార్కట్‌పల్లి,ఆగస్టు 6 ప్రభాతవార్త



వర్షాకాలం కారణంగా గడ్డి మొక్కలు, ఎక్కడబడితే అక్కడ పిచ్చి మొక్కలు అస్తవ్యస్తంగా పెరగడంతో యల్లారెడ్డిగూడెం ఉపసర్పంచ్ వడెనడ భూపాల్ రెడ్డి తన కార్యకర్తలతో కలిసి గ్రామంలోని 1,2,3వ వార్డులలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమానినఇన ఆదివారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో వర్షాకాలం కారణంగా పెరిగిన పిచిన, మొక్కల కారణంగా దోమలు, పాములకు ఆవాసాలుగా మారుతున్నాయని, గ్రామ పారిశుద్ధ్యసిబ్బంది డిమాండ్ల సాధనకు రాష్ట్ర వ్యాప్త సమ్మెలో పాల్గొనడంతో గ్రామాలలో పారిశుద్ధ్యం పూర్తిగా కుంటుపడిపోయిందని దీనివలన గ్రామ ప్రజలకు ప్రాణాపాయం ఉన్నందున అధికారపార్టీ చొరవ తీసుకుని సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలని గ్రామ కాంగ్రెస్ కమిటి ద్వారా ఆయన కోరారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కల్లూరి భాస్కర్, ఎల్లందుల లింగస్వామి, చిక్కుళ్ళ శివ, నంద్యాల మధు, కొండూరు అంజి, సుధీర్, అనిల్, దేవి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్థుల సహకారానికి ధన్యవాదాలు

నార్కట్‌పల్లి,ఆగస్టు 6 ప్రభాతవార్త : గ్రామంలో జానపద గేయ చిత్రీకరణకు సహకరించిన గ్రామస్థులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు యునిట్ సభ్యులు. ఆదివారం గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయం, పల్లెప్రకృతి వనంలో 'బంతిపూల తోటలో బంతులాట ' సన్నివేశాల చిత్రీకరణతో జానపదగేయ చిత్రీకరణ పూర్తయిందని అందుకు సహకరించి వారంతరికీ ప్రత్యేక ధ్యవాదాలు తెలిపారు దర్శకులు మంటి లింగస్వామి, నిర్మాత దేశగాని శంకరయ్య, రచయిత కోటేశ్, నటీనటులు అక్కనపల్లి భీష్మాచారి, శ్రీభాగ్య. కార్యక్రమంలో అర్చకులు ఉత్తరపల్లినర్సింహ్మా చార్యులు, జెరిపోతుల రమేశ్, మొట్టు రాములు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# రిటైర్డ్ ఆర్మీ జవాన్ మృతి



**... పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన జడ్పీ వైస్ చైర్మన్** బ్రేయిడ్ డెడ్ కారణంగా

**... అవయవదానికి ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులు**





కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త : కాగజ్‌నగర్ మండలంలోని విలేజ్ నెం.12కు చెందిన రిటైర్డ్ ఆర్మీ జవాన్ సురేష్ మండల్ ఇటీవల ప్రమాదవశాత్తు పశువును ఢీ కొట్టడం తీవ్ర గాయాలు కాగా బ్రేయిడ్ డెడ్ అయి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. విషయం తెలుసుకున్న కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు ఆదివారం ఆయన నివాసానికి వెళ్లి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. జడ్పీ వైస్ చైర్మన్ వెంట బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

**రిటైర్డ్ ఆర్మీ జవాన్ అవయవదానికి ముందకు వచ్చిన కుటుంబ సభ్యులు**

దేశసేవ కోసం జీవితాన్ని అంకిత చేశాడు. తాను చనిపోయాక అతని అవయవాలను దానం చేసేందుకు కుటుంబ సభ్యులు ముందకు వచ్చారు. కాగజ్‌నగర్ మండలంలోని నజ్రూల్‌నగర్ విలేజ్‌నెం. 12కు చెందిన రిటైర్డ్ ఆర్మీ జవాన్ సురేష్ మండల్ గతనెల జూలై 31వ తేదీన ప్రమాద వశాత్తు పశువును ఢీ కొట్టిన ఘటనలో తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. దీంతో అతని కుటుంబ సభ్యులు అవయవదానికి ముందకు వచ్చారు. సురేష్ మండల్ నుండి సేకరించిన అవయవాలను డాక్టర్ మరో ఎనిమిది మందికి అమర్చి ప్రాణాలు కాపాడారు. తమ కుమారుడు చని పోయి కూడా అవయవదాయాలతో ఎనిమిది మందిని కాపాడడం తమకు ఆనందాన్ని కల్గిస్తుందని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భాగ్య తపాసి మండల్, కుమార్తె అనుష్క ఉన్నారు. ఆదివారం నిర్వహించిన సురేష్ మండల్ అంత్యక్రియల్లో ఎక్స్‌సర్వీస్‌మెన్ వెల్ఫేర్ సొసైటి అసోసియేషన్ శివకుమార్, జనరల్ సెక్రటరి సునిల్ మండల్ వైస్ ప్రెసిడెంట్ పి. మండల్, స్టేట్ కోఆర్డినేటర్ అబ్దుల్ నయీమ్, గ్రామస్థులు,యువకులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

పెన్‌పహాడ్, ఆగస్టు 6 ప్రభాతవార్త



మండలంలో పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని, గడప గడపకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను చేరవేసి ప్రజలను చైతన్యపరచాలని బిఎస్పీ మండల అధ్యక్షుడు భీమపంగు నాగరాజు, నియోజకవర్గ అధ్యక్షుడు స్టాలిన్ అంబేద్కర్‌లు పేర్కొన్నారు. మండల కేంద్రంలో శనివారం రాత్రి 138, 139 బూత్ అధ్యక్షులు గూడపూరి దుర్గాప్రసాద్, ఒగ్గు సుదర్శన్‌ల ఆధ్వర్యంలో బహుజన గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఎస్పి పార్టీని బలోపేతం చేసి రానున్న ఎన్నికల్లో సూర్యాపేట నియోజకవర్గంలో బిసి అభ్యర్థిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవలన్నారు. డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను ముఖ్యమంత్రిని చేయాలని, గడప గడపకు ఏనుగు గుర్తు, పార్టీ సిద్ధాంతాలను వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చినపంగు నాగరాజు, గూడపూరి ఎల్లమ్మ, మట్టమ్మ, మామిడి రాణి, మేడి రాజు, వల్లపట్ల చందు, గద్దల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## యాదవ విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శిగా వెంకటయ్య యాదవ్ నియామకం

మర్రిగూడ, ఆగస్టు 6 ప్రభాతవార్త



యాదవ విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శిగా వడ్లకొండ వెంకటయ్యయాదవ్‌ను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు ఈరటి బాలరాజు యాదవ్ నియమిస్తూ ఆదివారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వెంకటయ్యయాదవ్ మాట్లాడుతూ తన నియామకానికి కృషి చేసిన జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## గద్దర్ మరణం తీరని లోటు

**- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆది శ్రీనివాస్**

**వేములవాడటౌన్, ప్రభాతవార్త :** ప్రజాగాయకుడు గద్దర్ మరణించడం ప్రజానీకానికి తీరని లోటని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వామపక్షాల భావంతో ప్రజలను చైతన్యపరచడంలో ముందుండేవారని వారన్నారు. తన పాటతో, తన ఆటతో తన గానంతో లక్షల మంది ప్రజలను మైమరిపించి ప్రభుత్వాల పనితీరును ఎండబెట్టడంలో ముందుండేవారని వారన్నారు. గద్దర్ మరణించడం చాలా బాధాకరమన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి: ద్దైద రవీందర్

చిట్యాల రూరల్, ఆగస్టు 6 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి ద్దైద రవీందర్ అన్నారు. మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు ఆధ్వర్యంలో గ్రామ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కాంగ్రెస్ నాయకులందరూ కలిసికట్టుగా పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మండల, గ్రామ స్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కందాటి రమేష్‌రెడ్డి, సింగిల్‌విండో మాజీ చైర్మన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు, నాయకులు యాదమ్మ, మందుగుల రామారావు, శ్రీనాథ్, బొ ంగు శంకరయ్య, నాగరాజు, శ్రీను, యాదగిరి, నరేష్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో జయశంకర్ జయంతి

కోదాడ టౌన్, ఆగస్టు 6 ప్రభాతవార్త

సమైక్య రాష్ట్రంలో నీళ్లు, నిధులు, నియామకాల విషయంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించి ఎలుగెత్తిన మహనీయుడు ఆచార్య జయశంకర్ సార్ అని ఎంపిడివో విజయశ్రీ అన్నారు. ఆదివారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా కోదాడ నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు తరాలకు వారధి తెలంగాణ జాతిపిత ఆచార్య జయశంకర్ సార్ చూపిన బాటలో నేటి యువత నడవాలన్నారు. తెలంగాణ ఆంధ్రా రాష్ట్రంలో విలీనం అవుతున్నప్పుడు కూడా తెలంగాణ ప్రజలు ఎదుర్కొనే సమస్యలను పసిగట్టి ఆనాడే విలీనం వద్దని ఎదురించిన మహనీయుడు జయశంకర్ సార్ అన్నారు. ఈ కార్యక్రమంలో అనంతారపు బ్రహ్మం, విద్యాచారి, రేవూరి వెంకటాచారి, అనంతారపు కృష్ణయ్య, రవీంద్రనాధ్ ఠాగూర్, ఉద్దోజు శ్రీనివాసచారి, దేవరకొండ వెంకటాచారి, మాదూరి ఓంకార్, వెగ్గళం కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సిద్ధాంత కర్తకు ఘన నివాళి

నార్కట్‌పల్లి,ఆగస్టు 6 ప్రభాతవార్త



తెలంగాణ సఅస్తిత్వానికి అక్షర రూపం ఇచ్చిన వైతాళికుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి కొనియాడారు.ఆదివారం ప్రొ.జయశంకర్ జయంతి సందర్భంగా విశ్వవిద్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని సార్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు.తన మేధస్సుతో తెలంగాణ ఉద్యమానికి విజ్ఞనీన సూత్రాలను అదినద సిద్ధాంత భూమికను సిద్ధపరిచిన తాత్వికుడు అని కీర్తించారు.వారి జీవితం నుండి ప్రేరణ పొంది ఆయన అడుగుజాడల్లో విద్యార్థులు తలెంగాణ పునర్ నిర్మాణానికి కృషి చేయాలని సూచించారు. విశ్వ విద్యాలయాలు చైతన్యానికి చలన శీలతకు ప్రతీకలుగా మారేందుకు అధ్య యనాలు చర్చలు జరగాలని సూచించారు.తెలంగాణ సమాజానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు.కార్యక్రమంలో డా॥ఒగ్గు సైదులు, ఎస్‌ఓ నరసింహ్మా,విద్యార్ధులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సాధనకు జయశంకర్ సేవలు చిరస్మరణీయం

చిట్యాల రూరల్, ఆగస్టు 6 ప్రభాతవార్త



ప్రత్యేక రాష్ట్ర సాధనకు ప్రొఫెసర్ జయశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమని సర్పంచ్ రత్నం పుష్పమ్మ నర్సింహ అన్నారు. మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని వేడుకలను గ్రామపంచాయితీ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ భావజాల వ్యాప్తికి జయశంకర్ తన జీవితాన్ని దారపోశారని కొనియాడారు. తెలంగాణ సమాజానికి ఎన్నటికీ స్ఫూర్తిప్రధాతగానే నిలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి దుబ్బ పద్మకుమారస్వామి, వార్డు సభ్యులు గోపగోని నర్సింహ, కోఆప్షన్ బుస్సు భిక్షపతి, భీమిడి చిన్న వెంకటరెడ్డి, నాయకులు చెరుకుపల్లి సాయిలు, గోపగోని నర్సింహ, పాపని వాసుదేవ్, మైల పరమేష్, బుస్సు మధుసూదన్, బొడిగె ప్రభాకర్, జిల్లా వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




# ఆర్యవైశ్య కార్పోరేషన్‌ను ఏర్పాటు చేయాలి

*కోదాడ రూరల్, ఆగస్టు 6 ప్రభాతవార్త*

ఆర్యవైశ్యులకు కార్పోరేషన్‌ను ఏర్పాటు చేసి రూ. 5 వేల కోట్ల నిధులను మంజూరు చేయాలని ఆవోపా రాష్ట్ర అధ్యక్షుడు మలిపెద్ది శంకర్, రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం నాయకులు, జడ్పీటీసి ఉప్పల వెంకటేష్‌లు అన్నారు. ఆదివారం పట్టణంలోని ఆర్యవైశ్య కార్పోరేషన్ సాధన సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర జనాభాలో 13 శాతం ఉన్న ఆర్యవైశ్యులకు చట్ట సభల్లో ప్రాతినిధ్యం లేదన్నారు. ఆర్యవైశ్యుల్లో అనేక మంది పేదవాళ్లు ఉన్నారని వారిని ఆర్థి కంగా, సామాజికంగా బలోపేతం చేసేందుకు కార్పో రేషన్ ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేయా లని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ఆర్యవైశ్యులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. హక్కుల సాధన కోసం ఆర్యవైశ్యులంతా ఐక్యంగా



ఉద్యమించాలన్నారు. కాగా ఆర్యవైశ్య కార్పోరేషన్ ఏర్పాటుకు ఆర్యవైశ్య అఫీషియల్స్ ప్రొఫెషనల్ అసోసియేషన్ కోదాడ అధ్యక్షుడు ఇమ్మడి రమేష్ ఆధ్వర్యంలో పట్టణంలో నాగుబండి రామ్మూర్తి నగర్ నుండి వందలాది మంది ఆర్యవైశ్యులు భారీ ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక గునుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పలు అంశాలపై చర్చిం చారు. తమ హక్కుల సాధనకు కార్యా చరణను రూపొందించి దశల వారీగా ఉద్యమాలు నిర్వ హిస్తామని రాష్ట్ర నాయకులు పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో ఆవోపా రాష్ట్ర ఫైనాన్షియల్ సెక్రటరీ కందికొండ శ్రీనివాస్, పైడి మర్రి నారాయణరావు, ఇరు కుళ్ల చెన న్నకేశవరావు, వంగవీటి రామారావు, ఒరుగంటి ప్రభాకర్, వెంపటి మధు సూదన్, వెంపటి వెంకటేశ్వరరావు, గొల్ల చంద్రయ్య, నాగుబండి శ్రీనివాసరావు, పందిరి సత్య నారాయణ, చల్లా ప్రకాష్, కందిబండ వెంక టేశ్వర్లు, వంగవీటటి శ్రీనివాసరావు, రాయపూడి వెంకటనారాయణ, ఒరుగంటి కిట్టు, జగిని ప్రసాద్, యాదా సుధాకర్, గాథంశెట్టి శ్రీనివాస రావు, పలువురు ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

# కబడ్డి క్రీడకు మరింత వన్నె తేవాలి

*కోదాడ టౌన్, ఆగస్టు 6 ప్రభాతవార్త*

కబడ్డి క్రీడకు మరింత వన్నె తెచ్చేందుకు జిల్లా కబడ్డి అసోసియేషన్ కృషి చేస్తుందని అసోసియేషన్ జిల్లా అధ్య క్షుడు బెల్లంకొండ రామచందర్‌గౌడ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎంఎస్ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన సూర్యాపేట జిల్లా కబడ్డి క్రీడాకారుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ గల క్రీడాకారులను వెలికితీసి జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు రాబోయే రోజుల్లో ప్రత్యేక శిక్షణా శిబిరాలు నిర్వహించి ప్రోత్స హిస్తామన్నారు. క్రీడాకారులంతా కబడ్డి క్రీడ అభివృద్ధికి ఐక్యంగా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నామ నర్సింహారావు, ఉపాధ్యక్షులు సిఐ లాల్ మహ్మద్, షేక్ ఇమామ్, ఎస్. వెంకటేశ్వర్లు, రాజుల యాదగిరి, సీనియర్ క్రీడాకారులు, రిటైర్డ్ పిడి వేనేపల్లి శ్రీనివాసరావు, కళాశాల చైర్మన్ పందిరి నాగిరెడ్డి,



సీఈవో ఎస్ఎస్‌రావు, జాతీయ క్రీడాకారులు సిఐ గోపి, రవీందర్‌రెడ్డి, అసోసియేషన్ సభ్యులు వెంకటరెడ్డి, సునీల్‌కుమార్, శివనాథ్‌రెడ్డి, ముస్తఫా, కబడ్డి మాజీ క్రీడాకారులు, పిఇటిలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

*నడిగూడెం, ఆగస్టు 6 ప్రభాతవార్త*



తెలంగాణ సిద్దాంతకర్త, ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వ హించారు. ఎంపిపి యాతా కుల జ్యోతి మధుబాబు, సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్‌యాదవ్, అధికారులు జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన ఆశయసాధనకు కృషి చేయాలన్నారు. తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ నిర్వహించిన పాత్ర ఎనలేనిదని జీవితాన్నంతా తెలంగాణ రాష్ట్ర సాధనకు త్యాగం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో యర్రయ్య, ఎంపివో లింగారెడ్డి, సూపరింటెండెంట్ సయ్యద్ ఇమామ్, ఏపీవో నగేష్, శ్రీనివాస్, బాబు. రాజు, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నాయకుల సంతాపం


*నడిగూడెం, ఆగస్టు 6 ప్రభాతవార్త*

మండలంలోని రత్నవరం గ్రామానికి చెందిన సోమా భారతమ్మ మృతి చెందగా ఆదివారం జరిగిన దశదిన కార్యక్రమంలో నాయకులు పాల్గొని సంతాపం ప్రకటించారు. ఎంపిపి యతాకుల జ్యోతి మధుబాబు, సర్పంచ్ పగడాల పద్మ ప్రభాకర్‌రెడ్డి పలువురు నాయకులు భారతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆమె మృతి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో పోలంపల్లి వెంకటేశ్వర్లు, వీరగోవిందు, యుగంధర్, సంజీవరెడ్డి, నర్సింహరావు తదితరులు పాల్గొన్నారు.



## ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

*అనంతగిరి, ఆగస్టు 6 ప్రభాతవార్త*



తెలంగాణ సిద్దాంతకర్త, ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు నేటి యువతకు ఆదర్శం కావాలని ఎంపిపి చు ండూరు వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా మండల పరిషత్ కార్యా లయంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం కోసం నిరంతరం పరితపించిన మహానీయుడు అని, తెలంగాణ రాష్ట్రం కోసం మేధావి వర్గాన్ని ఏకతాటిపైకి తెచ్చి ఉద్యమ స్ఫూర్తిని నింపిన గొప్ప మహనీయ వ్యక్తి అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసి స్వరాష్ట్ర సాధన కోసం ఎనలేని కృషి చేశారన్నారు. నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకుని వారు చూపిన బాటలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## కాంతమ్మ మృతి పట్ల సంతాపం

*అనంతగిరి, ఆగస్టు 6 ప్రభాతవార్త*



మండల పరిధిలోని ఖానాపురం గ్రామ పంచాయితీ సిబ్బంది బండ్ల భాస్కర్ తల్లి కాంతమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో విషయాన్ని తెలుసుకున్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగు రాధాకృష్ణ. కార్మిక సంఘం నాయకులు ఆదివారం కాంతమ్మ మృతి పట్ల సంతాపం తెలిపారు. ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు తెలిపారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

*కోదాడ టౌన్, ఆగస్టు 6 ప్రభాతవార్త*



తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశ ంకర్ జయంతిని ఆదివారం స్థానిక ఎంఎస్ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎస్ విద్యా సంస్థ ల చైర్మన్ పందిరి నాగిరెడ్డి జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ తెలంగాణ సిద్దాంతకర్త, ప్రొఫెసర్ జయశంకర్‌ను స్మరించు కోవడం తన అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో పందిరి ఫౌండేషన్ సీఈవో ఎస్ఎస్‌రావు, ప్రిన్సిపాల్స్ వేనేపల్లి శ్రీనివాసరావు, తోట రంగా రావు, అధ్యాపకులు దుర్గాప్రసాద్, పాషా, ప్రసాద్, పందిరి ఫౌండేషన్ సభ్యులు జలంధర్, భగత్, రామకోటయ్య, రాజేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆచార్య జయశంకర్ ఆశయాలను సాధించాలి

*కోదాడ రూరల్, ఆగస్టు 6 ప్రభాతవార్త*



తెలంగాణ సిద్దాంతకర్త, ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు నేటి యువత కు ఆదర్శం కావాలని ఎంపిపి చింత కవిత రాధారెడ్డి అన్నారు. ఆదివారం ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా పట్టణంలోని మండల పరిషత్ కార్యా లయంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం కోసం నిరంతరం పరితపించిన మహానీయుడు అని, తెలంగాణ రాష్ట్రం కోసం మేధావి వర్గాన్ని ఏకతాటిపైకి తెచ్చి ఉద్యమ స్ఫూర్తిని నింపిన గొప్ప మహనీయ వ్యక్తి అని కొనియాడారు. నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకుని వారు చూపిన బాటలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు బొల్లం కళ్యాణ్, ఎంపిడివో విజయశ్రీ, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్‌వి ఆధ్వర్యంలో జయశంకర్ జయంతి వేడుకలు

*మునగాల, ఆగస్టు 6 ప్రభాతవార్త*

తెలంగాణ సిద్దాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఆదివారం మండల పరిధిలోని ఇందిరా అనాధ వృద్దాశ్రమంలో టిఆర్ఎస్‌వి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్దాశ్రమంలోని అనాధలు, వృద్దులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్‌వి నియోజకవర్గ అధ్యక్షుడు పాషా మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం కోసం నిరంతరం పరితపించిన మహానీయుడు అని, తెలంగాణ రాష్ట్రం కోసం మేధావి వర్గాన్ని ఏకతాటిపైకి తెచ్చి ఉద్యమ స్ఫూర్తిని నింపిన గొప్ప మహనీయ వ్యక్తి అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసి స్వరాష్ట్ర సాధన కోసం ఎనలేని కృషి చేశారన్నారు. నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకుని వారు చూపిన బాటలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో బొర్రా వంశీ నాని, క్రాంతికుమార్, తరుణ్‌రెడ్డి, మహిముద్, నరేష్, అఖిల్, ఆసిఫ్, రియాజ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా యుద్ధనౌక గద్దర్‌కు ఘన నివాళి

నాగార్జునసాగర్, ఆగస్టు 6, ప్రభాతవార్త:



నాగార్జునసాగర్ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో నాగార్జునసాగర్‌లోని విలేకర్లు విజయ్ విహార్ ఆవరణలో గద్దరచిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. బడుగు బలహీన వర్గాల కోసం, దళితుల పక్షాన నిల్చొని తన ఆట పాటలతో చైతన్యం నింపి, తెలంగాణ ఉద్యమంలో పొడుస్తున్న పొద్దై అమ్మ తెలంగాణ మా, అని నినదించి, తానే ఒక ఉద్యమ పాటలా నిల్చున్న గద్దర్ నిష్క్రమణ బాధాకరం. జోహార్ ప్రజాయుద్ధనౌక, నువు పాడిన పాటల్లో విప్లవ బావుటావై నితనయం ఎగురుతూనే మనుషుల మదిలో చిరస్థాయిగా నిలబడి ఉంటారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ కుకుడాల మల్లిఖార్జునరావు, యానక శ్యాం కుమార్, రమణ, వెంకటసుబ్బయ్య, కనకరాజు, నామ లింగయ్య, విజయ్‌కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహనీయుల జయంతి వేడుకలు


చిట్యాల, ఆగస్టు 6 ప్రభాతవార్త



మున్సిపాలిటీలో తెలంగాణ రాష్ట్ర పితామహుడు, సిద్దాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్, కొనపురి సాంబశివుడుల జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి వారికి ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వారు చేసిన త్యాగాలను, కృషిని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఎద్దులపురి కృష్ణ, ఏర్పుల పరమేష్, తాండూరు చంద్రం, కోసనం అశోక్, నూతి సైదులు, కంభంపాటి సైదులు, అమరోజు నవీన్, గుంటోజు శ్రీనివాస్, సల్ల రాజు, మైల పవన్, పిల్లుట్ల కమల్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకులు అందజేత

చిట్యాల, ఆగస్టు 6 ప్రభాతవార్త



మున్సిపాలిటీలోని 10వ వార్డుకు చెందిన మంచాల ఎల్లయ్య గత కొద్ది నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్నాడు. అతని కుటుంబ పరిస్థితి తెలుసుకున్న సత్యసాయి సేవా సంస్థ సభ్యులు మేడిశెట్టి అంజయ్య, చందా వెంకటేశ్వర్లు, మేడిశెట్టి ఝాన్సీ, చందా నాగలక్ష్మి, తేళ్ల జ్యోతిలు సంస్థ తరపున నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సిలివేరు మౌనిక శేఖర్, గ్రంధాలయ చైర్మన్ దాసరి నరసింహలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

బీబీనగర్, ఆగస్టు 6 ప్రభాతవార్త

బీబీనగర్ మండలం పడమటి సోమారం గ్రామానికి చెందిన ఏర్పుల వెంకటయ్య ఇటీవల మృతి చెందాడు. ఈ విషయాన్ని మండల రైతు కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి ఆయన సమకూర్చిన రూ.10 వేల ఆర్థిక సహాయంను ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మాజీ చైర్మన్ ఆల్వ వీరారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు ఆల్వ బలవంతరెడ్డి, మాజీ ఎంపిటిసి బొమ్మగోని ప్రతిభ బస్వయ్య, వార్డు సభ్యులు జెమ్మిగారి మధు, బిఆర్ఎస్‌వై అధ్యక్షులు బుర్రి భిక్షపతి, ఎస్ఎంసి చైర్మన్ గండు అంజయ్య, నాయకులు బద్దం భిక్షపతి, ఏర్పుల కుమార్, జెమ్మిగారి జనార్ధన్ తదితరులున్నారు.

# శాలివాహన ఇండ్లల్లో మహనీయుల పుస్తకాల ఆవిష్కరణ

చౌటుప్పల్, ఆగస్టు 6 ప్రభాతవార్త

మనిషి జీవన యానానికి మట్టి కుండలు, మట్టి పాత్రల పాత్ర వెలకట్టలేనివని తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తండపల్లి లోని శాలివాహన నివాసానికి వెళ్లి మహాత్మా జ్యోతిరావు పూలేపై వనపట్ల సుబయ్య రచన బహుజన బావుట, డా॥దామెర రాములు రచన అయిన నేను సావిత్రిబాయి పూలే మాట్లాడుతున్నాను, దీర్ఘ కవితలను సిల్వేరు యాదయ్య నివాసంలో శాలివాహణ కార్మికులతో కలిసి ఆదివారం గౌరీశంకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చేతి వృత్తుల వారి తరాల బాదల్ని గాదల్ని చరిత్రగా మలిగి బహుజనుల కోసమే జీవితాలను అంకితం చేసిన మహాత్మా జ్యోతిరావుపూలే, సావిత్రి బాయి పూలే రచనలను కుండలు చేసే మా ఇండ్లకు వచ్చి ఆవిష్కరింప జేయడం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా కుల వృత్తిని అభివృద్ధి చేసుకునేందుకు స్థలం కేటాయించాలని, చెరువుల్లో బంకమట్టిని సేకరించుకునే హక్కు కల్పించాలని, దేవాదాయాల్లో



శాలి వాహనులనే పూజారులుగా నియమించాలని ఈ సందర భంగా గౌరీ శంకర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శాలివాహన సంఘం అధ్యక్షులు చిలివేరు కృష్ణ, వీరయ్య, ఊశయ్య, నర్సింహా, శేఖర్, గాలయ్య, నారయ్య, సత్తయ్య, నర్సింహా, జంగయ్య, అంజయ్య, యాదయ్య తదితరులున్నారు.

## తెలంగాణ కోసం పరితపించిన కొత్తపల్లి

వేములపల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త



తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమంలోనూ తెలంగాణ కోసం నిరంతరం పరితపించిన మహా మనిషి కొత్తపల్లి జయశంకర్ అని వేములపల్లి వైస్ ఎంపిపి పాదూరి గోవర్ధని అన్నారు. ఆదివారం ప్రొఫెసర్ జయశంకర్ సార్ 89వ జయంతి సందర్భంగా ఎంపిడిఓ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి నివాళుర్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ కోసం కలలుగని తెలంగాణ రాకుండానే దివంగతులు కావడం బాధాకరమన్నారు. జయశంకర్‌సార్ ఆశయసాధనకు ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఇంచార్జి ఎంపిడిఓ, ఎంపిఓ సంగీత సిబ్బంది అనిత, నిర్మల్ తదితరులు పాల్గొన్నారు.

## పిసిసి ఎగ్జిక్యూటివ్ సమావేశంలో పాల్గొన్న ధనలక్ష్మి బాలనారాయణగౌడ్

దేవరకొండ,6ఆగస్టు,ప్రభాతవార్త:



ఏఐసిసి తెలంగాణ ఇన్చార్జ్ మాణిక్‌రావ్ ఠాక్రే ఆధ్వర్యంలో ఆదివారం హైద్రాబాద్‌లో గాంధీభవన్‌లో జరిగిన పిసిసి ఎగ్జిక్యూటివ్ సమావేశంలో దేవరకొండ మండలం తాటికోల్ సర్పంచ్, రాష్ట్ర సర్పంచుల ఫోరం మహిళ అధ్యక్షురాలు,తెలంగాణ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ,భారత్ జోడోయాత్రి, తెలంగాణ ప్రచారకమిటి ఎగ్జిక్యూటివ్ సభ్యులు ధనలక్ష్మి బాలనారాయణగౌడ్ పాల్గొన్నారు. 2024లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. పార్టీ బలోపేతానికి తమవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.


## మంత్రుల హామీలను అమలు చేయాలి

సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 6 ప్రభాతవార్త

మునుగోడు ఉప ఎన్నికల్లో రాష్ట్ర మంత్రులు ఇచ్చిన హామీలను అమలు చేయాలని టిడిపి నియోజవకర్గ ఇచార్జీ జక్కలి అయిలయ్య యాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం నారాయణపురంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గత ఉప ఎన్నికల్లో మునుగోడు గ్రామాల్లో పర్యటించిన సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు తగిన బుద్ధి చెప్పాలన్నారు. టిడిపి ఆదరించాలని కోరుతూ టిడిపి రాష్ట్ర అధ్యక్షులు జ్ఞానేశ్వర్ నాయకత్వంలో త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా బస్సు యాత్ర చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో టిడిపి మండల కన్వీనర్ ఏర్పుల సుదర్శన్, నాయకులు ముత్యాల విజయ్‌కుమార్, వలిగొండ మాదవ్, పగిళ్ల రవీందర్, భిక్షం తదితరులున్నారు.

## పద్మశాలి యువజన సంఘం అధ్యక్షునిగా వినయ్‌కుమార్


చౌటుప్పల్, ఆగస్టు 6 ప్రభాతవార్త



చౌటుప్పల్ పద్మశాలి యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక ఆదివారం ఏకగ్రీవంగా జరిగింది. నూతన అధ్యక్షునిగా గోశిక వినయ్, ఉపాధ్య క్షులుగా గోలి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా బత్తుల యశ్వంత్, సహాయ కార్యదర్శిగా గోశిక స్వామి, కోశాధికారిగా ఆయిటిపాముల మల్లికార్జున్, సాంస్కృతిక కార్యదర్శిగా గోశిక భానుచందర్, క్రీడా కార్యదర్శిగా అవిరేను రాజు, గ్రంధాలయ కార్యదర్శిగా గోశిక సతీష్, కార్యాలయ కార్యదర్శిగా చాణక్య, గౌరవ సలహాదారులుగా గోశిక బాలనర్సింహాలు ఎన్నికయ్యారు. పద్మశాలి అనువంశిక సంఘం అద్యక్షులు గోశిక స్వామి, పద్మశాలి మహాజన సంఘం అధ్యక్షులు బడుగు యాదగిరిల సమక్షంలో జరిగిన సమావేశంలో ఎన్నికల అధికారిగా బడుగు శ్రీరాములు వ్యవహారించగా, సమావేశంలో గోశిక రవీందర్, గోశిక నర్సింహా, గోశిక సత్యత్య, గోశిక భాస్కర్ తదితరులున్నారు.

## కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పాటుపడాలి : రామాంజనేయులుగౌడ్

బీబీనగర్, ఆగస్టు 6 ప్రభాతవార్త



రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్ అన్నారు. స్థానిక పిఆర్‌జి గార్డెన్స్‌లో మండల కాంగ్రెస్ పార్టీ ముక్య నాయకులు, కార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిధిగా హాజరైన ఆయన మాట్లాడుతూ భువనగిరి అసెంబ్లీ నుంచి పార్టీ ఎవ్వరికి టికెట్ ఇచ్చినా వారి గెలుపే లక్ష్యంగా సంఘటితంగా పాటుపడాలన్నారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ నాయకులు పోటోళ్ల శ్యామ్‌గౌడ్, బాలక్రిష్ణగౌడ్, పంజాల పెంటయ్య, ఆగమయ్య, ప్రభాకర్, తాళ్ల శ్రీను, వెంకటేశం, తాళ్ల జంగయ్య, వాసుదేవరెడిడ, రాజేందర్ నాయక్, బుచ్చి రాములు, శ్రీకాంత్, సర్పంచులు, ఎంపిటిసిలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు రాజేందర్, వాసుదేవరెడ్డి, వెంకటేశం, ప్రభాకర్, తాళ్ల శ్రీను, బెండ ప్రవీణ్, రఘు, వేణు, శ్రీకాంత్, రమేష్ తదితరులున్నారు.

# విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

## - రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య

*నల్లగొండటౌన్ ఆగస్ట్ 6 ప్రభాతవార్త*

విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందని బిసి సంక్షేమ సంఘం జాతీయఅధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య విమర్శించారు. బిసి విద్యార్థిసంఘం ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లాకేంద్రంలో రెండు రోజుల నిరాహార దీక్ష కార్య క్రమాన్ని బిసి సంక్షేమ సంఘం జాతీయఅధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య దీక్షను పరామర్శించి నిమ్మరసం ఇచ్చి రిలేదీక్షలను విరమింపజేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు బడ్జెట్ ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. ఇంజనీరింగ్, ఎంబిఏ, ఎంసిఏ, పిజి, డిగ్రీ, ఇంటర్ తదితర కాలేజీ కోర్సులు చదివే బిసి విద్యార్థుల మొత్తం ఫీజుల స్కీంను పునరుద్ధరించాలని కోరారు. ఎస్టీ, ఎస్సీ, మైనార్టీ విద్యార్థులకు ఇస్తున్న మాదిరిగానే బిసి, ఇబిసి విద్యార్థులకు కూడాపూర్తి ఫీజులు మంజూరు చేయాలన్నారు. జిల్లా అధ్యక్షులు జనార్దన్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన నిరాహార దీక్ష కార్యక్రమానికి సంఘీభావం తెలపడానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు తండు సైదులుగౌడ్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు



నాగార్జున, విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిల్లపల్లి అంజి, పగిళ్ల సతీష్, మోదీ రాందేవ్, పగిడి జీడయ్య పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు ఫారింగ్ నరేష్‌గౌడ్, మండల యాదగిరియాదవ్, కొంపల్లి రామన్నగౌడ్, నిమ్మనకోటి శివకుమార్, బచ్చనబోయిన సాయికుమార్, మండల సురేష్‌యాదవ్, దూదిమెట్ల నరేష్‌యాదవ్, పంగ రమేష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.




# ఎంపిపి ట్రస్టు ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత

*బీబీనగర్, ఆగస్టు 6 ప్రభాతవార్త*



యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం రాయరావుపేట గ్రామంలో ఇటీవల మృతి చెందిన పాండాల రాజయ్య కుటుంబానికి ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్ అన్న ట్రస్టు ఆద్వర్యంలో సర్పంచు బొర్ర సంతోష రమేష్ సమక్షంలో ఆ కుటుంబానికి సమకూర్చిన రూ.10 వేల ఆర్థిక సహాయంను ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు బొర్ర సుజాత గండయ్య, బిఆర్ఎస్ నాయకులు యర్కల దర్శన్, మాజీ దేవస్థాన కమిటీ చైర్మన్ బ్రహ్మచారి, మాజీ బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు పాండాల సురేష్, ఆంజనేయ స్వామి దేవస్థాన చైర్మన్ కోట్ల పెంటేష్, బిఆర్ఎస్ నాయకులు రొంపి ఆనంద్, బొర్ర సురేష్, పాండాల సహదేవ్ తదితరులున్నారు.

# శాస్త్రీయ దృక్పథం ఉన్న సమాజమే వికసిస్తుంది

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డి

*నాగార్జునసాగర్, ఆగస్టు 6, ప్రభాతవార్త:*

శాస్త్రీయ దృక్పథం ఉన్న సమాజమే వికసిస్తుందని అక్కడ ప్రజలు సమానత్వంతో జీవిస్తారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డి, ఆర్‌టిఐ మాజీ కమీషనర్ కట్ట శేఖర్ రెడ్డిలు అన్నారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ ఎఫ్ ఉమ్మడి జిల్లా మాజీ నాయకులు ఆత్మీయ సమ్మేళనం నాగార్జునసాగర్ విజయ విహార్‌లో ఆదివారం అట్టహాసంగా జరిగింది. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిధులుగా హాజరై మాట్లా డారు. అశాస్త్రీయత మూఢనమ్మకాలు వంటివి ఎప్పటికి సమాజానికి మంచివి కావన్నారు. విద్యార్థి దశలో చదువుతూ పోరాడు




చదువుకై పోరాడు అంటూ సమసమాజ స్థాపనకు కృషి చేసి ఇప్పుడు వివిధ రంగాలలో పనిచేస్తున్న వారు ఒకచోట చేరడం ఆనందదాయకం అన్నారు. తమ ఉద్యమ స్ఫూర్తి పోరాట అనుభవాలు నేటితరం విద్యార్థి నాయకులకు అంద జేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యను ఆశాస్త్రీయత వైపు మళ్లిస్తోందని దీని పపట్ల ప్రతి విద్యార్థి చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత ప్రస్తుత విద్యార్థి నేతలతి మరియు మాజీ నాయకులపై కూడా ఉందని వారు ఉద్ఘాటించారు. రాష్ట్రంలో దేశంలో జరుగుతున్న రాజకీయ పరిణామాల అధ్యయం చేయాలని సూచించారు. కట్టా శేఖర్‌రెడ్డి జెండా ఆవిష్కరించి సమావేశాన్ని ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో జిహెచ్‌ఎంసి డిప్యూటి కమీషనర్ తిప్పర్తి యాదయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, ఆహ్వాన కమిటి చైర్మన్ శ్రీనివాస్, కోచైర్మన్లు మెగావత్ సీతారం, రమావత్ రాజేష్, రమావత్ మల్లిఖార్జున్, కట్ట వెంకట్‌రెడ్డి, గుర్రం వెంకట్‌రెడ్డి, ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షకార్యదర్శులు ఎల్ శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికులకు ఇచ్చిన జిఓ 60ని పకడ్బందీగా అమలు చేయాలి

*బీబీనగర్, ఆగస్టు 6 ప్రభాతవార్త*



జుగ్రామ పంచాయతీ కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జిఓ 60ని పకడ్బందీగా అమలు చేయాలని సిఐటియు మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కార్మికులు చేపట్టిన 32వ రోజు దీక్షా శిబిరాన్ని ఆదివారం ఆయన సందర్శించి సంఘీభావం తెలుపుతూ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల పట్ల ప్రభుత్వం సానుకూలంగా వ్యవహరించి వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి భాస్కర్, పాశం బాలయ్య, సిల్వేరు రమేష్, గుర్రం మార్కండేయ, మునగెల్లి స్వామి, నల్లోల సుదాకర్, కుమార్ స్వామి, యాకరి లింగం, బొల్లపెల్లి బాలస్వామి, భూమనోళ్ల పోచయ్య, పొట్ట పాపమ్మ తదితరులున్నారు.

# ప్రజా గాయకుడు గద్దర్‌కు తెలంగాణ సాహిత్య సాంస్కృతిక అధ్యయన వేదిక ఘన నివాళి

*కొండమల్లేపల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త*

కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఆదివారం ప్రజా గాయకుడు గద్దర్ అకాల మరణం పట్ల తెలంగాణ సాహిత్య సాంస్కృతిక అధ్యయన వేదిక(తెస్సా) ఆధ్వ ర్యంలో సంతాపాన్ని ప్రకటించారు. ఈసందర్భంగా కవులు మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకోసం ఎన్నో ఉద్యమాలు చేసి యువతను, ప్రజా ప్రతినిధులకు చైతన్యాన్ని తీసుకొచ్చి రాష్ట్ర ప్రజలను ఏకం చేసి ప్రజా గాయకుడు గద్దరని కొనియాడారు. నీపాటనై వస్తున్నానమ్మో అని పాడిన గద్దర్ ఇప్పుడు నీ పాటనైపోతున్నానమ్మో అంటూ వారు నివాళుర్పించారు. తెలంగాణ ఉద్యమం కోసం తన గళంతో ప్రజా గళాన్ని వినిపించిన ప్రజా గాయకుడు గద్దర్ హఠాన్మరణం బాధాకరమని ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ఆయన మరణవార్త జీర్ణించు



కోలేని విషయమని తెస్సా కవులు తెలిపారు. సంతాపం ప్రకటించిన వారిలో తెలంగాణ సాహిత్య, సాంస్కృతిక అధ్యయన కమిటీ సభ్యులు వాసుదేవరావు, ఉడత సలేశ్వర్ యాదవ్, రంజాన్ బేగ్ పాల్గొన్నారు.

# ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు

*చౌటుప్పల్, ఆగస్టు 6 ప్రభాతవార్త*

తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమ కారుడు, ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా తంగడపల్లిలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయన ఆశయ సాధన కోసం పాటుపడాలన్నారు. ఈ కార్య క్రమంలో మాజీ సర్పంచు ముటుకుల్లోజు దయాకరాచారి, గడ్డం రాజారత్నం, రావుల ముత్యాలు, బొడ్డు ముత్యం, జిట్టా క్రిష్ణ, గ్యార కిష్టయ్య, సిలివేరు శేఖర్, నర్మద, అస్లాం, లింగస్వామి, శివ, లక్ష్మణ్, నారాయణ, రాములు, నాని, లింగస్వామి, చక్రి, చంద్రయ్య, గణేష్ తదితరులున్నారు.



# వార్త వార్షికోత్సవ సంచిక ఆవిష్కరణ

*చింతపల్లి,6ఆగష్టు,ప్రభాతవార్త:*

వార్త దినపత్రిక 27వ వార్షికోత్సవ సంచికను ఆదివారం మాల్ పట్టణ కేంద్రంలోని వారి నివాసంలో చింతపల్లి మండల ఎంపిపి కొండూరు భవాని పవన్‌కుమార్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 27 సంవత్సరాలుగా ప్రజలకు సన్నిహితంగా ఉంటూ ప్రజాసమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో ప్రథమభూమిక పోషిస్తుందన్నారు.అక్షరమే ఆయుధంగా మలిచి రాజకీయ పార్టీలకు ఈతీతంగా నిజాలను నిర్భయంగా వెలికి తీస్తూ ప్రజాసమస్యలపై సమరం చేస్తున్న వార్త దినపత్రిక యాజమాన్యానికి వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



# ఘనంగా ప్రొ.జయశంకర్ సార్ జయంతి

*కొండమల్లేపల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త*

తెలంగాణ సిద్ధాంతకర్త క్రీ.శే.ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా కొండమల్లేపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన నివాళులర్పించారు. ఆదివారం స్థానిక కొండమల్లేపల్లి మండల కేంద్రం లోని మన కార్యాలయంలో



కొండమల్లేపల్లి ఎంపిపి దూదిపాల రేఖాశ్రీధర్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రొ.జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు వేమన్‌రెడ్డి, వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, సిఎపల్లి ఉపసర్పంచ్ మంగ్యానాయక్, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కో-ఆర్డినేటర్ ఎండి ఖదీర్, గుర్రపుతండా కాంగ్రెస్ నాయకులు రమావత్ సేవా నాయక్, రవి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ పరామర్శ

చిట్యాల, ఆగస్టు 6 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో గాలి లక్ష్మీనర్సింహ కూతురు ప్రవళిక అనారోగ్యంతో ఆదివారం మరణించారు. ప్రవళిక మృతదేహంపై మున్సి పల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మెండే సైదులు, పొన్నం లక్ష్మయ్య, వర కాంతం నరేందర్‌రెడ్డి, సాగర్ల గోవర్ధన్, కోమటిరెడ్డి అమరేందర్‌రెడ్డి, గంట శ్రీనివాస్‌రెడ్డి, ఎలిమినేటి రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ సార్‌కు ఘన నివాళులు

చిట్యాల, ఆగస్టు 6 ప్రభాతవార్త



తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా బిఆర్ఎస్ పట్టణ యువజన విభాగం నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు చిత్రగంటిటి ప్రవీణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సొంత కుటుంబాన్ని నిర్మించుకోకుండా తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసిన అజన్మ బ్రహ్మచారి జయశంకర్ సర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిట్ట శేఖర్, జోగు శ్రీకాంత్, బాకి నాగరాజు, యాసిన్, అశోక్, పెరుమాళ్ల ప్రదీప్, శ్రీశైలం, చంటి, ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.


## గద్దర్ మృతిపై తీవ్ర దిగ్భ్రాంతి

చిట్యాల, ఆగస్టు 6 ప్రభాతవార్త

ప్రజా యుద్ధనౌక, ప్రజా గాయకుడు, కళాకారుడు గద్దర్(74) అకాల మరణం పట్ల సిపిఎం జిల్లా జిల్లా కమిటీ సభ్యులు, ప్రజా నాట్య మండలి జిల్లా నాయకులు జిట్ట నగేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గద్దర్ మరణం, పేద ప్రజలకు నష్టమని, వారి మరణంతో ప్రజా గొంతుక మూగబోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మాభూమి సినిమాతో సినీ పరిశ్రమలోకి అడుగు పెట్టిన గద్దర్ అనేక ప్రజా ఉద్యమాలకు పాటలు పాడి ప్రజలను చైతన్య వంతులు చేశారన్నారు. జన నాట్య మండలి కళాకారుడిగా పాటలు పాడి ప్రజా గాయకుడిగా పేరు తెచ్చుకున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేత నంది అవార్డు అందుకున్నారని తెలిపారు. గద్దర్ నక్సలైట్ ఉద్యమానికి తన ఆట, పాటలతో అండగా నిలిచారన్నారు. గద్దర్ ఎందరో ప్రజా గాయకులుగా గురు వుగా నిలిచారన్నారు. తన ఒంట్లో బుల్లెట్ ఉన్నా ప్రజలను చైతన్య పర్చడంలో తమ పాటతో అందరినీ ఆలోచింపజేశారని, వారి మరణం ఎన్నటికీ వృధా కాదని తెలిపారు.

## బుచ్చిరెడ్డి మృతికి ఎమ్మెల్యే చిరుమర్తి నివాళి

చిట్యాల రూరల్, ఆగస్టు 6 ప్రభాతవార్త



మండల పరిధిలోని ఏపూర్ గ్రామానికి చెందిన ఎంపల్ల బుచ్చిరెడ్డి విద్యుద్ఘాతంతో ఈ నెల 5న మృతి చెందాడు. విషయం తెలుసుకున్న నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గ్రామంలోని బుచ్చిరెడ్డి నివాసానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలిపారు. ఈ మేరకు మృతుని కుటుంబానికి రూ. 50 వేలు నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. ఆయన వెంట సర్పంచ్ పాలెం మాధవి మల్లేష్‌గౌడ్, బిఆర్ఎస్ కార్మిక విభాగం మండల అధ్యక్షుడు కొలను సతీష్‌గౌడ్, మాజీ ఎంపిటిసి కోయగూర నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## బిసిల సంక్షేమానికి కృషి - ఆర్.కృష్ణయ్య

నార్కట్‌పల్లి,ఆగస్టు 6 ప్రభాతవార్త



ప్రాంతాలకు అతీతంగా బిసిల సంక్షేమానికి ఎల్లవేళలా కృషి చేసూనత ఉంటానని,అందరి అభివృద్ధికి ప్రతి ఒక్కరు ముందుండి బిసిల హక్కుల సాధనకు పోరాడాలని జాతీయ బిసి సంఘం అధ్యక్షుడు రాజ్యసభ సభ్యులు ఆర.కృష్ణయ్య అన్నారు.ఆదివారం జాతీయ రహదారిపై గల వివేరా హోటల్‌లో ఆయనను మండల యాదవ సంఘం అధ్యక్ష ఉపాధ్యక్షులు మట్టిపల్లి శ్రీనివాస్, మేడబోయిన నాగరాజు మరియు మండల యాదవ సంఘం నాయకులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సన్మా నించారు. మండల సంఘం నూతన బాధునయలను ఆయనకూడా సన్మానించి యాదవ సంఘం అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో పెద్దగొల్ల జనిగె కనకయ్య, సారె గొల్ల అఅఖిల భారత యాదవ సంఘం మండల అధ్యక్షుడు ఇట్టబోయిన మహేశ్, జాల సైదులు, తెలుసూరి నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రో.జయశంకర్ సార్ జయంతి


నార్కట్‌పల్లి,ఆగస్టు 6 ప్రభాతవార్త



మలిదశ తెలంగాణ ఉద్యమ రథసారథి ప్రొ.జయశంకర్ సార్ 89వ జయంతి ఉత్సవాలను ఆదివారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మండల ప్రజా పరషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డి సార్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ సాధన ఉద్యమంలో ఆయన అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎంపిటిసి పుల్లెంల ముత్తయ్య, దుబ్బాక పావని శ్రీధర్, నెమ్మాని సర్పంచ్ గంట్ల నర్సిరెడ్డి , ప్రజాప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజధానిలో "సార్" జయంతి వేడుకలు

నార్కట్‌పల్లి,ఆగస్టు 6 ప్రభాతవార్త



దేశరాజధానికి న్యూఢిల్లీలో జరుగుతున్న పబ్లిక్ లైబ్రరీ ఫెస్టివల్‌లో భాగంగా ఆదివారం ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ అయాచితం శ్రీధర్, నల్లగొండ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, సూర్యాపేట చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్,తెలంగాణ భవన్ రెసిడెంట్ కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ , వివిధ జిల్లాల చైర్మన్లు, తదితరులు ప్రొ.జయశంకర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి తెలంగాణ సాధనలో ఆయన కృషిని కొనియాడారు.

## నాటకాలు మన కళలకు ప్రతిరూపాలు

నార్కట్‌పల్లి,ఆగస్టు 6 ప్రభాతవార్త




అంతరించిపోతున్న మన కళలను బ్రతికించుకోడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ జడ్‌పిటిసి దూది మెట్ల సతనయ్య యాదవ్ అన్నారు.శనివారం నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో శ్రీ శారదా నాట్య మండలి సురభి వారు ప్రదర్శించిన శ్రీ కృష్ణ లీలలు నాటక ప్రదర్శనకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయి మాట్లాడారు.కళాకారులను ప్రోత్సహిస్తూ వారి కళను కాపాడాలని కోరారు.




## ముజాఫర్ కృతజ్ఞత కూడిక కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకుడు బచ్చుపల్లి గంగాధర్‌రావు

నకిరేకల్, ఆగస్ట్ 06 ప్రభాతవార్త :



నకిరేకల్ పట్టణానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు ముజాఫర్ ఇటీవల మృతి చెందాడు. ఆదివారం నకిరేకల్ మండలం గోరెంకలపల్లి గ్రామంలో మేలుకొలుపు మినిస్ట్రీస్ చర్చిలో నిర్వహించిన ముజాఫర్ కృతజ్ఞత కూడిక కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకుడు, బిజిఆర్ ఫౌండేషన్ చైర్మన్ బచ్చుపల్లి గంగాధర్‌రావు పాల్గొని ముజాఫర్‌తో పరిచయాన్ని గుర్తు చేసుకున్నారు. ముజాఫర్ కుటుంబీకులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం బిజిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో క్రిష్టియన్ మత పెద్దలు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు బ్యాగులు, పెన్నులు, నోట్ పుస్తకాల పంపిణి

నకిరేకల్, ఆగస్ట్ 06 ప్రభాతవార్త :



లయన్స్‌క్లబ్ ఆఫ్ నకిరేకల్ సెంటీనియల్ డిస్ట్రిక్ట్ 320ఇ ఆధ్వర్యంలో నకిరేకల్‌లోని వివియం ప్రాథమిక పాఠశాలలో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న 40మంది విద్యార్థులకు క్లబ్ ప్రతినిధి టి సైదులు సహకారంతో నోట్ పుస్తకాలు, పెన్నులు బ్యాగ్స్ పంపిణి చేసినట్లు క్లబ్ ప్రతినిధులు ఆదివారం తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజినల్ చైర్మన్ బి.రవీందర్, క్లబ్ అధ్యక్షుడు వంటెపాక సోమేష్, డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ చంద్రశేఖర్ శెట్టి, వెంకటరెడ్డి, శ్రీనివాస్, పాఠశాల హెచ్ఎం భద్రయ్య, ఉపాధ్యాయులు రామయ్య తదితరులు ఉన్నారు.

## రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్యకు ఘన స్వాగతం

చిట్యాల రూరల్, ఆగస్టు 6 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్యకయు చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో దేశబోయిన నర్సింహ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఆదివారం నల్లగొండ నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న ఆయనను మార్గమధ్యంలో వెలిమినేడు వద్ద కాసేపు ఆగారు. రాజ్యసభ సభ్యుడి గా ఎన్నికై తొలిసారిగా గ్రామానికి వచ్చిన సందర్భంగా ఆయనకు దేశ బోయిన నర్సింహ శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలి పారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో కూనూరు గణేష్, గోలి సాయిరాం, గోలి సాయికిరణ్, చిన్నంసాయి,ఆరూరి పవన్, విజయ్, సైదులు గౌడ్ పాల్గొన్నారు.



# ప్రొఫెసర్ జయశంకర్‌కు నివాళులు



**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:** ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ పాటించాలని జిల్లా స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ హేమంత్ కేశవ్‌పాటిల్ అన్నారు. ఆదివారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ హేమంత్ కేశవ్‌పాటిల్, అధనపు కలెక్టర్ (రెవిన్యూ) జె. శ్రీనివాస్, తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీ శంకర్, అధికారులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్థానిక అధనపు కలెక్టర్ హేమంత్ కేశవ్‌పాటిల్ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర సాధనకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. తెలంగాణ ఆవశ్యతను ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి తెలంగాణ ఉద్యమ సిద్ధాంత కర్త అని ఉద్యమ స్ఫూర్తిని, సేవలను కొనియాడారు. జయశంకర్ కలలుగన్న తెలంగాణ మనకు సిద్ధించిందని ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు తూచ తప్పకుండా పాటించాలని అన్నారు. అధనపు కలెక్టర్ (రెవిన్యూ) జె.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ సమాజానికి స్ఫూర్తి ప్రధాత అని అన్నారు. ఆచార్య జయశంకర్ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, స్వయం పాలన కోసం జీవితాంతం పాటు పడ్డారని ఆయన తెలిపారు.

**సాహిత్య అకాడమీ ప్రచురించిన పుస్తకాల ఆవిష్కరణ :** తెలంగాణ సాహిత్యాన్ని భవిష్యత్తు తరాలకు అందించడానకి సాహిత్య అకాడమీ కృషి చేస్తుంది అని తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్ అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాహిత్య అకాడమీ ప్రచురించిన డా. దామెర రాములు రచించిన నేనే సావిత్రిబాయి పూలే మాట్లాడుతున్నాను. వనపట్ల సుబ్బయ్య రచించిన బహుజన బావుటా దీర్ఘ కావ్యం అనే రెండు పుస్తకాలను అధనపు కలెక్టర్‌లతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బి.సి. అభివృద్ధి సంక్షేమ అధికారి ఖాజా నజీం అలీ అప్సర్, బిసి స్టడీ సర్కిల్ డైరక్టర్ కె. విజయ్‌కుమార్, కలెక్టరేట్ పరిపాలన అధికారి మోతీలాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఐదు నూతన గ్రామ పంచాయితీలకు ఆమోదం

**– ఎమ్మెల్యే శానంపూడి చొరవతో ఏర్పాటు**

**నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 6 ప్రభాతవార్త :** హుజూర్‌నగర్ నియోజకవర్గంలో కొండాయి గూడెం, జానల్‌దిన్నె, లాల్‌లక్ష్మిపురం, జగ్గతండా, దుబ్బతండా గ్రామాలు నూతన గ్రామ పంచాయితీలుగా ఏర్పడనున్నాయి. హుజూర్‌నగర్ ఎమ్మెలే య్ర శానంపూడి సైదిరెడ్డి ప్రత్యేక చొరవ చూపి పంచాయితీరాజ్ శాఖ మంత్రికి ప్రతిపాదనలు పంపించగా ఆమోదం లభించి ఉత్తర్వులు జారీ అయా య్యి. నేరేడుచర్ల మండలంలోని కల్లూ ్లరు గ్రామ పంచాయితీలో భాగంగా ఉన్న లాల్‌లక్ష్మిపురం, వైకుంఠాపురం గ్రామాలలో జానల్‌దిన్నె, గరిడేపల్లి మండలం గానుగబండ గ్రామ పంచాయితీ పరిధిలో కొండాయిగూడెం, మేళ్లచెరువు మండలం లోని కప్పలకుం టతండా పంచాయితీపరిధిలోని దుబ్బతండా, హేమ్లతండా గ్రామ పంచాయితీ పరిదిలోని జగ్గతండాలు నూతన గ్రామ పంచాయితీలుగా ఏర్పాటు కాను న్నాయి.



నియోజకవర ్గంలోని ఈ 5 గ్రామాలుఅభివృద్ధిలో వెనుకబాటుకు గురవడంతో ప్రత్యేక చొరవ చూపి నూతన పంచాయితీలుగా ఏర్పాటు చేసేందుకు ఎమ్మెల్యే సైదిరెడ్డి చేసిన కృషి ఫలితాలనిచ్చింది. నేరేడుచర్ల మండలంలో ఇప్పటి వరకు 17 గ్రామ పంచాయితీలుండగా ఈ రెండు నూతన పంచాయితీల ఏర్పాటుతో 19 గ్రామ పంచాయితీలకు చేరుకుంటాయి.

# విస్తృతమవుతున్న తెలంగాణ సాహిత్యం

**దివ్య కవితల పుస్తకాల ఆవిష్కరణ**

**కుల వృత్తుల వారితో పుస్తకాల ఆవిష్కరణ**

**తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్**



**నడిగూడెం, ఆగస్టు 6 ప్రభాతవార్త :** మరుగున పడిపోయిన తెలంగాణ సాహిత్యం విస్తృతమవుతుంది. 2014కు ముందు సాహిత్యంతో పాటు కులవృత్తులకు ఆదరణ కరువైంది. రోజు రోజుకు కుల వృత్తులు సైతం అణగారి పోతున్నాయి. సాహిత్యం పట్ల మక్కువ తగ్గింది. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన అనంతరం ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ సాహిత్య అకాడమీని ఏర్పాటు చేశారు. దీంతో ఎన్నో సాహిత్య కార్యక్రమాలను చేపట్టి తెలంగాణ ప్రజలకు సాహితీ అభిరుచిని పెంపొందిస్తున్నాము. అదే విధంగా కుల వృత్తులను ప్రోత్సహిస్తూ వారి సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అణగారిన కులవృత్తులను ప్రోత్సహిస్తూ పలు పథకాలను ప్రవేశపెట్టి ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ అన్నారు. మండల కేంద్రమైన నడిగూడెంలో ఆదివారం బహుజన బాహుటా నేను సావిత్రిభాయి పూలే మాట్లాడుతున్నాను దివ్య కవితల పుస్తకాలను కుల వృత్తుల వారితో ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో, మహారాష్ట్రలోని పూణె, నాందేడ్, నాగపూర్ తదితర నగరాల్లో సైతం ఈ పుస్తకాలను ఆవిష్కరించినట్లు పేర్కొన్నారు. సూర్యాపేట జిల్లాలోని నలు మండలాల్లో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకల సందర్భంగా వీటిని ఆవిష్కరించినట్లు గౌరీశంకర్ స్పష్టం చేశారు. కుల వృత్తుల వారి వద్దకు వెళ్లి వారితోనే ఈ పుస ్తకాలను ఆవిష్కరింపజేసినట్లు, కుల వృత్తులకు ప్రభుత్వం ఏ మేరకు ప్రోత్సాహమిస్తుందో వారికి అవగతం చేసినట్లు తెలిపారు. బహుజన బావుటా దివ్య కవితలను వనపట్ల సుబ్బయ్య అనే కవి రాశారని, నేను సావిత్రి భాయి పూలే మాట్లాడుతున్న దివ్య కవితల పుస్తకాన్ని డాక్టర్ దామెర రాములు వ్రాయగా రాష్ట్ర వ్యాప్తంగా ఆవిష్కరించినట్లు తెలిపారు. ఈ రెండు పుస్తకాలు, కుల వృత్తుల వారితో పాటు ప్రజలను ఎంతో చైతన్యపరుస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమ విజయవంతానికి కవులు, రచయితలు, చేతివృత్తుల వారు, విద్యావంతులు, ప్రజాప్రతినిధులు ఎంతగానో సహకరించారని పేర్కొన్నారు. ఆదరణ కరువవుతున్న తెలంగాణ సాహిత్యం వెలుగు పథంలో పయనించేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి, విజయవాడ, గుంటూరు తదితర నగరాల్లో ఈ దివ్య కవితల పుస్తకాలను ఆవిష్కరించి తెలంగాణ సాహిత్య ప్రాధాన్యతను తెలియజేశామన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు ఖలీల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందాలి

**అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలకు ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలి**

**సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని సభ్యుల డిమాండ్**



**ప్రభాతవార్త. సూర్యాపేట :** జిల్లాలో ప్రభుత ్వ పథకాలు అర్హులైన లబ్దిదారులకు అందేలా చూడాలని, అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలకు ప్రోటోకాల్ ప్రకారం ప్రజాప్రతినిధులందరినీ ఆహ్ ్వనించాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గుజ్జా దీపికా యుగంధర్‌రావు అన్నారు. ఆదివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సిహెచ్. ప్రియాంక అధ్యక్షతన జరిగిన జిల్లా పరిషత్ సర ్వసభ్య సమావేశంలో చైర్‌పర్సన్ మాట్లాడారు. ప్రభుత్వం రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. రైతు రుణమాఫీ కింద మొదటి విడతగా జిల్లాలో 17 వేల మందికి లక్ష రూపాయల చొప్పున రుణమాఫీ జరిగిందన్నారు. జనరల్ సర్జరీలు, ఇఎన్‌టి చికిత్సలు నిర్వహిస్తున్నట్లు డిఎంహెచ్‌వో తెలిపారు. ఆశా వర్కర్లకు ట్యాబ్‌లు అందజేసి అన్ని కుటుంబాల ఆరోగ్య వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి డిజిటల్ రిజిస్టర్‌లు అందిస్తున్నామన్నారు. 16 ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల మరమ్మత్తులు, నూతన భవనాల నిర్మాణం కొనసాగుతుందన్నారు. కండ్ల కలక నివారణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో మొదటి, రెండవ విడతలో 76 పల్లె దవాఖానాలు ఏర్పాటు చేసి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. పౌరసరఫరాల శాఖ నుండి 148 వసతి గృహాలు, 1186 పాఠశాలలకు 255.816 మెట్రిక్ టను ్నల సన్న బియ్యం సరఫరా చేస్తున్నట్లు పౌరసరఫరాల శాఖ అధికారి తెలిపారు. వానాకాలంలో రైతుల నుండి రూ. 531.68 కోట్లతో 258155 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో పైకాన్ని జమ చేశామన్నారు. పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఆవులు, గేదెలకు మెరుగైన చికిత్సలు అందిస్తున్నట్లు తెలిపారు. గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం కొనసాగుతుందన్నారు. గొర్రెల పంపిణీలో భాగంగా రెండవ విడతలో ఇప్పటి వరకు 170 మంది లబ్దిదారులకు రూ. 2.97 కోట్ల వ్యయంతో గొర్రెల యూనిట్లు అందించినట్లు తెలిపారు. 850 చెరువుల్లో 355.62 లక్షల చేప పిల్లలకు టెండర్లు పిలిచినట్లు తెలిపారు. జిల్లాలో త్వరలో మహిళా సొసైటీని ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. మన ఊరు – మన బడి కింద 329 పాఠశాలలను గుర్తించినట్లు 27 పాఠశాలల్లో పనులు పూర్తిగావించి ప్రారంభించినట్లు తెలిపారు. 12 పాఠశాలలు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. మరో 50 పాఠశాలల్లో పనులు కొనసాగుతున్నాయి. వివిధ శాఖల అధికారులు అభివృద్ధి పనుల నివేదికలను చదివి వినిపించారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం అధిక ఫీజులు వసూలు చేస్తున్నందున నియంత్రించాలని పలువురు సభ్యులు డిమాండ్ చేశారు. అదే విధంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని సభ దృష్టికి తీసుకువచ్చారు. పలువురు జడ్పీటీసిలు, ఎంపిపిలు లేవనెత్తిన సమస్యలను చైర్‌పర్సన్, అదనపు కలెక్టర్ నోట్ చేసుకుని పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ గోపగోని వెంకటనారాయణ, సీఈవో సురేష్, వివిధ శాఖల అధికారులు, జడ్పీటీసిలు, ఎంపిపిలు పాల్గొన్నారు.

# కెమిస్ట్రీ లెక్చరర్ లేక ఇబ్బందులు

**బోధన లేకుండా ఉత్తీర్ణతపై అనుమానాలు**

**ఏడాదిన్నర క్రితం కాళీ అయిన పోస్ట్**

**ఆత్మకూర్ఎస్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నెమ్మికల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లోకెమిస్ట్రీ లెక్చరర్ లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏడాదిన్నర కాలంగా పోస్ట్ ఖాళీగా ఉన్నప్పటికీ బర్తీ చేయకపోవడం పట్ల అధికారులపై విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లెక్చరర్ లేకున్న ఉత్తీర్ణత సాధించడంతో తరగతుల్లో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో 22 మంది, రెండవ సంవత్సరంలో 20 మంది విద్యార్థులు ఉన్నారు. 2022 జనవరి నుండి ఇప్పటికి లెక్చరర్ లేరనీ వెంటనే లెక్చరర్ పోస్టు భర్తీ చేయాలని లేదా కాంట్రాక్టు పద్ధతిలోనైనా తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు. లేనిచో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామన్నారు.

**ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాము: ప్రిన్సిపల్ రకెంద కుమార్**

కళాశాలలో కెమిస్ట్రీ లెక్చరర్ లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు.

# ప్రజా గాయకుడు యుద్ధనౌక గద్దర్ ఇకలేరు

### శోకసంద్రంలో అభిమానులు, విప్లవకారులు, ప్రజాసంఘాలు



**భువనగిరి ప్రభాతవార్త :** ప్రజా యుద్ధ నౌక, ప్రముఖ ప్రజా గాయకుడు గద్దర్(76) అనారోగ్యంతో గత కొంతకాలంగా బాధపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయనను కుటుంబ సభ్యులు అపోలో ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ ఆదివారం మధ్యాహ్నం తుది శ్వాస విడిచారలు. ఆయన మరణ వార్త విప్లవోద్యమకారులను, అభిమానులను, తెలంగాణ కళాకారులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. రంగారెడ్డి జిల్లా తుఫాన్‌లో 1949లో జన్మించన గద్దర్ ఆసలు పేరు గుమ్మడి విట్టల్ రావు ఆయన విద్యాభ్యాసం అంతా హైదరాబాదులోనే సాగింది. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన ఆయన 1975లో కెనరా బ్యాంకులో ఉద్యోగం చేశారు. ఆయనపై విప్లవ రచయితల విప్లవకారుల ప్రభావం ఉన్న నేపథ్యంలో విప్లవ సాహిత్యంపై ఆకర్షుడయ్యాడు. తన ఆట పాటలతో జీవిత పర్యంతం విప్లవోద్యమానికి ఊపిరిలు ఊదారు. తెలంగాణ ఉద్యమం ఎగిసి పడటంతో కీలక భూమిక పోషించారు. పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా.. పోరు తెలంగాణమా.. అంటూ ప్రజల్లో తెలంగాణ ఉద్యమ చైతన్యాన్ని రగలించారు. ఎన్నో తెలంగాణ ఉద్యమ పాటలను రచించి ప్రజల్లో చైతన్యాన్ని రగిలించారు. పేద ప్రజల పక్షాన జరిపి పోరాటాలకు మద్దతునిచ్చారు. బూటకపు ఎన్‌కౌంటర్లను ఎప్పటికప్పుడు ఖండిస్తూ తన పాటల ద్వారా పోలీసు నుండి డిపార్టుమెంటును ఎండుగట్టేది. జూలై 31న గద్దర్ అపోలో ఆసుపత్రి నుంచి తన చికిత్సపై పత్రికా ప్రకటన విడుదల చేశారు. వెన్నుపూసలు ఇరుకున్న తూట 25 సంవత్సరాలని ఇటీవల పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు మద్దతుగా మా భూములు మాకే అనే నినాదంతో పాల్గొన్న అన్నారు. నా పేరు జనం గుండెల చప్పుడు నా గుండె చప్పుడు ఆగిపోలేదు అన్నారు. కానీ ఎందుకో గుండెకు గాయమైంది. చికిత్స కోసం ఆసుపత్రిలో చేరానని తెలిపారు. ఇటీవలే ఆయన గద్దర్ ప్రజా పార్టీ పేరుతో కొత్త పార్టీని స్థాపించారు. పీపుల్స్ వార్ మావోయిస్టు పార్టీలో





విస్తరణలో గద్దర్ ప్రజా గాయకుడిగా తన వంతు చేయూతను పార్టీకి అందించారు. గతంలో గద్దర్‌పై అగంతకులు జరిపిన కాల్పుల్లో ఆయన తీవ్రంగా గాయపడి కోలుకున్నారు. ఆయన వెన్నుపూసలో ఇప్పటికీ ఆనాటి కాల్పుల్లో దిగిన తూటా ఉండిపోయింది. విప్లవ ఉద్యమ ప్రాంతాల నుండి ప్రజాస్వామిక ఆలోచనలకు, ఓటు హక్కు రాజకీయాల వైపు వెళ్లారు. గద్దర్ ఆకస్మిక మరణం విప్లవోద్యమానికి పౌర ఉద్యమాలకు తీరని లోటుగా భావిస్తున్నారు. గద్దర్ మృతి పట్ల ప్రముఖ రాజకీయ నాయకులు, విప్లవకారులు, ప్రజాసంఘాలు, అభిమానులు సంతాపం వ్యక్తం చేశారు.

**-భువనగిరితో గద్దర్‌కు ఉన్న అనుబంధం**

భువనగిరి, ఆలేరు ప్రాంతాలతో గద్దర్‌కు వీడదీయరాని బంధం ఉంది. 1975లో కెనరా బ్యాంకు ఉద్యోగిగా భువనగిరిలో పనిచేశారు. ఆనాటి నుండి చనిపోయేంతవరకు ఈ ప్రాంత రాజకీయ నాయకులు ప్రజాసంఘాలు, విప్లవ సంఘాలతో ఎన్నో సంబంధాలు ఉన్నాయి. తెలంగాణ తొలి దశ మలిదశ ఉద్యమాల సభలు సమావేశంలో భువనగిరిలో జరిగిన ప్రతి సారి పాల్గొని కీలక పాత్ర వహించారు. కాళోజి నారాయణరావుతో కలిసి తెలంగాణ ఐక్యవేదికల సదస్సు 1997లో గద్దర్ నాయకత్వంలో భువనగిరిలో జరిగింది. భువనగిరి, వలిగొండ, మోత్కూరు, ఆలేరు ప్రాంతాలలో జరిగిన సభలకు హాజరై తన ఆటపాటల ద్వారా ప్రజల్లో చైతన్యాన్ని తీసుకువచ్చారు. ప్రజా కళాకారుని బెల్లి లలిత హత్య అనంతరం జరిగిన పోరాటంలో కీలక పాత్ర పోషించి హంతకులకు శిక్షించాలను ప్రజా సంఘాల ఐక్య పరిచి ప్రజా ఉద్యమాలు చేపట్టారు. విప్లవోద్యమానికి దూరమైన అనంతరం అన్ని రాజకీయ పార్టీలతో సన్నిహితంగా ఉంటూ భువనరిగి యాదగిరిగుట్ట ప్రాంతాలకు తరుచుగా వచ్చారు. టీపీసీసీ డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్, ఇతర నాయకులకు ఆయన సన్నిహితంగా ఉండేవారు. ఆయన మరణించారన్న వార్త ఆయన అభిమానులను, ప్రజా సంఘాలను కలచివేసింది. ఆయన జ్ఞాపకాలను సన్నిత్యాన్ని గుర్తు చేసుకుంటూ తంగళ్ళపల్లి రవికుమార్ నివాళులర్పించారు.



# తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆచార్య జయశంకర్ కీలక భూమి

### - నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి



**నల్లగొండటౌన్ ఆగస్ట్ 6 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆచార్య జయశంకర్ కీలక భూమి.. ఉద్యమకాలంలోను, ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు తర్వాత కూడా వరాఉ చూపిన మార్గంలో కెసిఆర్ నడిచారని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. ఆచార్య జయశంకర్ 89వ జయంతి సందర్భంగా ఆదివారం జిల్లాకేంద్రంలోని మున్సిపల్ ఆఫీస్ పక్కనగల వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వారు ఉంటే తెలంగాణ అభివృద్ధిని చూసి సంతోషించేవారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం వారికెపుడు రుణపడి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ చీర పంకజ్‌యాదవ్, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, సీనియర్ నాయకులు, చిట్యాల సింగిల్ విండో చైర్మన్ సుంకరి మల్లేష్‌గౌడ్, కల్లుగీత కార్మిక అభివృద్ధి సంస్థమాజీ చైర్మన్ కటికం సత్తయ్యగౌడ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, జమాల్‌ఖాద్రి, సింగిల్ విండో చైర్మన్ ఆలకుంట నాగరత్నంరాజు, కౌన్సిలర్లు పట్టపల్లి శ్రీనివాస్, పున్న గణేష్, బోయినపల్లి శ్రీనివాస్, జెరిపోతుల అశ్విని భాస్కర్ గౌడ్, పట్టణపార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, కార్యదర్శి సందినేని జనార్ధన్‌రావు, తిప్పర్తి వైస్ ఎంపిపి ఏనుగు వెంకటరెడ్డి, మాజీ కౌన్సిలర్లు మిర్యాల యాదగిరి, రావుల శ్రీనివాసరెడ్డి, కుకునూరు వీరాచారి, వీరమల్లభాస్కర్, రాములు, కంచర్ల విజయ తదితరులు పాల్గొన్నారు.

**పోలీస్ కార్యాలయంలో..**

తెలంగాణ రాష్ట్రం కోసం అనునిత్యం పరితపించి మన ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని ఎలుగెత్తి చాటి మలిదశ ఉద్యమానికి సిద్ధాంతకర్తగా నిలిచిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్‌సార్ 89వ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ




కె.అపూర్వరావు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు. ఈసందర భంగా ఎస్‌పి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటే లక్ష్యంగా, స్వరాష్ట్ర సాధన కోసం తన చివరి శ్వాస వరకు పోరాడినాడని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జయశంకర్‌సార్ తెలంగాణ ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసి ఆజన్మ బ్రహ్మచారిగా జీవించారన్నారు. 1969 తెలంగాణ ఉద్యమంలోను, అంతకుముందు నాన్ ముల్కీ ఉద్యమంలో, సాంబార్-ఇడ్లీ గోబా క్ ఉద్యమంలో పాల్గొన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు ఆవశ్యకతపై పలు పుస్తకాలు రచించారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కళ్లారా చూడకముందే 2011 జూన్ 21న మరణించడం బాదాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో యస్.బి.డిఎస్పీ సోమ్ నారాయణ్‌సింగ్, నల్లగొండ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, 2 టౌన్ సిఐ పి.యన్.డి .ప్రసాద్, వన్‌టౌన్ సిఐ సత్యనారాయణ, ఉమెన్ పోలీస్ స్టేషన్ సిఐ కొండల్‌రెడ్డి, ఆదిరెడ్డి, శ్రీను, ఆర్ఐ హరిబాబు, యస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

**సమాచారహక్కు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో..**

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొ.జయశంకర్ జయంతిని సమాచార హక్కుపరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం నల్లగొండలో సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ చైర్మన్ డా.బొమ్మెరబోయిన కేశవులు, జలసాధన సమితి జాతీయ అధ్యక్షులు దుశ్చర్ల సత్యనారాయణలు ప్రొ.జయశంకర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డా.కేశవులు మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్తగా తెలంగాణ ప్రజలను చైతన్యం చేయడంలో ఆయన కీలకపాత్ర పోషించారని అన్నారు. జలసాదన సమితి చైర్మన్ దుశ్చర్ల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రొ.జయశంకర్ తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని మొదటినుంచి ప్రశ్నించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బచ్చగోని దేవేందర్‌యాదవ్, కోల శివకృష్ణ, దోనాల భాస్కర్ పాల్గొన్నారు.

**జడ్‌పి కార్యాలయంలో ...**

జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయంలో ఆచార్య జయశంకర్ జయంతి చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల లువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో జడ్‌పి సిఈవో ప్రేమ్‌కరణ్‌రెడ్డి, ఉప కార్యనిర్వహణ అధికారి నాగయ్య, సిబ్బంది రాంబాబు తదితరులు పాల్గొన్నారు.




# రోడ్డు వెడల్పు పనులు వేగవంతం చేయాలి : ఎమ్మెల్యే చిరుమర్తి



**నకిరేకల్, ఆగస్ట్ 06 ప్రభాతవార్త :** నకిరేకల్ పట్టణ కేంద్రంలో జరుగుతున్న రోడ్డు వెడల్పు పనులను వేగవంతం చేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అధికారులను ఆదేశించారు. నకిరేకల్ పట్టణంలో రోడ్డు వెడల్పు పనులను ఆదివారం ఆయన పరిశీలించారు. పనుల విషయంలో ఎలాంటి నాణ్యత లోపం లేకుండా చేపట్టాలని, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులు నిర్వహించాలన్నారు. ఆయన వెంట నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, నాయకులు పెండెం సదానందం, రాచకొండ వెంకన్న, యల్లపురెడ్డి సైదిరెడ్డి, రాచకొండ శ్రవణ్ తదితరులు ఉన్నారు.

# నాగార్జునసాగర్ జలశయ నీటిమట్టం



**నాగార్జునసాగర్, ఆగస్టు 6, ప్రభాతవార్త:**

నాగార్జునసాగర్ జలాశయం నీటిమట్టం రోజు రోజుకు తగ్గుతుంది. ఎగువ ప్రాజెక్టులపై ఉన్న నదులు నిండితే సాగర్‌కు నీటిరాక కొనసాగనున్నది. ఆదివారం సాయంత్రానికి 590 అడుగులకు గాను 514.90 అడుగులు 140.1396 టిఎంసీలకు సమానంగా ఉన్నది. కుడి కాలువకు, ఎడమ కాలువకు నీటి విడుదలలేదు. ఎస్‌ఎల్‌బిసికి 1350 క్యూసెక్కులు, మొత్తం నీటి విడుదల 1350 క్యూసెక్కులుగా ఉన్నది.

# గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలను వెంటనే పరిష్కరించాలి

మిర్యాలగూడ రూరల్, ఆగస్టు 6 (ప్రభాతవార్త)

కార్మిక చట్టాల సంస్కరణపై మరో ఉద్యమం చేపట్టతామని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గస్థాయి గ్రామపంచాయతీ సిబ్బంది ఒక్క రోజు శిక్షణ కార్యక్రమాన్ని స్థానిక మిర్యాలగూడ మండల పరిషత్ సమావేశమందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు సంస్కరణ పేరిట కొత్త చట్టాలు తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కొత్త చట్టాలు కార్మికులకు ఉరితాలుగా మారుతున్నాయని, కార్మికుల సంక్షేమాన్ని పూర్తి విస్మరించేందుకు పాలకులు కుట్రలు చేస్తున్నారన్నారు. 32 రోజులుగా గ్రామపంచాయతీ సిబ్బంది సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. కార్మికుల స్థానంలో ప్రైవేట్ వ్యక్తులను నియమించి పనులు చేయించుకోవడం సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, సహాయకార్యదర్శి డాక్టర్ మల్లు




గౌతమ్‌రెడ్డి, హమాలి వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రాంమూర్తి, మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా నాయకులు లక్ష్మీనారాయణ, సిఐటియు నాయకులు దయానంద్, శ్రీనివాస్‌తో పాటు జిపి సిబ్బంది మంద అనూక్, శివ, బుచ్చయ్య, శ్రీనివాస్‌రెడ్డి, నర్సయ్య, నాగరాజు, రవి, వెంకటేశ్వర్లు, సైదులు, జహీర్, ప్రసాద్, సుశీల, సైదమ్మ, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ సార్ ఉద్యమ స్ఫూర్తి..మనందరికి ఆదర్శం

మిర్యాలగూడ క్రైం, ఆగస్టు 6 (ప్రభాతవార్త)

మలిదశ తెలంగాణ ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్‌సార్ నినాదం ఇంటింటికి చేరడంతోనే తెలంగాణ ఉద్యమానికి ఊపిరిచ్చిందని, ఆతని నినాదంతోనే ఢిల్లీ దిగివచ్చి కాంగ్రెస్ నాయకురాలు సోనియాగాంధీ తెలంగాణ ప్రకటన చేశారని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ఆర్.కృష్ణయ్య అన్నారు. ఆదివారం పట్టణంలోని హనుమాన్‌పేట వద్ద గల ఫ్లైఓవర్‌బ్రిడ్జి కింద ప్రొఫెసర్ జయశంకర్‌సార్ విగ్రహంతో పాటు మహనీయులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్, అబ్దుల్‌కలాం, సావిత్రిబాయిపులే, అమరవీరుడు శ్రీకాంత్‌చారి విగ్రహాల స్థాపనకు మిర్యాలగూడ మున్సిపల్‌ఫ్లోర్ లీడర్, సామాజికవేత్త బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌ఆర్)తో కలిసి భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్‌సార్ తెలంగాణ ఉద్యమానికి ముందుండి నడిపించిన గొప్ప నాయకుడుగా అభివర్ణించారు. ఆయన స్ఫూర్తి నిరాడంబర జీవితమే మనందరికి ఆదర్శప్రాయమన్నారు. పట్టణ నడిబొడ్డులో మహనీయుల విగ్రహాలను బిఎల్ఆర్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గం బిఎల్ఆర్ లాంటి సామాజిక సేవకుడు ఎంతో అవసరమని, అతనితోనే మిర్యాలగూడ నియోజకవర్గం అభివృద్ధి సాధిస్తుందన్నారు. పైసలు అందరికి ఉంటాయి..కానీ ఖర్చు పెట్టే నైజమున్న నాయకుడే ప్రజలకు మేలు చేయగలరని తెలిపారు మా సంపూర్ణ మద్దతు బిఎల్ఆర్‌కు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ



అధ్యక్షుడు నూకల వేణు గోపాల్‌రెడ్డి, జిల్లా ఎంపిటిసిలఫోరం కార్యదర్శి బెజ్జం సాయి, చిలుకూరు బాలు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తమ్మడబోయిన అర్జున్, కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి, క్రికెటర్ జాని, బండి యాదగిరిరెడ్డి, రుణాల్‌రెడ్డి, రవినాయక్, నాగలక్ష్మీతో పాటు సిద్దూనాయక్, అజారుద్దీన్, సర్పంచ్ తక్కెళ్లపల్లి శ్రీనివాస్, రాజబోయిన నాగరాజు, పాతకోటి సుధాకర్, బిసి సంఘం రాష్ట్ర నాయకులు పగిడి జీడయ్యయాదవ్, తిరుమలగిరి అశోక్, సర్నాల వెన్న, గుడిపాటి కోటయ్యయాదవ్, దశరథనాయక్, వెంకటేష్‌గౌడ్, దారం మల్లేష్‌యాదవ్, బిసి యువజన సంఘం పట్టణ అధ్యక్షుడు చిలకల మురళీయాదవ్, జెఎసి రాష్ట్ర నాయకులు మారం శ్రీనివాస్‌తో పాటు కౌన్సిలర్లు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, ఎస్‌సి,ఎస్‌టి , బిసి యువజన నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## అభాగ్యులకు ఎల్లప్పుడూ అండగాఉంటాం

త్రిపురారం,6ఆగస్టు,ప్రభాతవార్త:



ఆపదలో ఉన్న అభాగ్యులు, ఆపన్నులకు ఎల్లప్పుడూ అన్నివిధాలుగా అండగా ఉంటానని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు.ఆదివారం మండలంలోని బెజ్జికల్ ,చెన్నాయిపాలెం,బొర్రాయి పాలెం,రాజేంద్రనగర్, లోక్యతండా,అంజన పల్లి తదితర గ్రామాలోని సుమారు 62మంది 5వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని స్వయంగా వారింటికి వెళ్లి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవ లక్ష్యంగా భావించిన తాను ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ,గిరిజనులకు ,వికలాంగులకు,అనాథలు,వృద్ధులకు ఆసరాగా ఉండేందుకు తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఎలాంటి ప్రతిఫలాపేక్ష లేకుండా మున్ముందు సంస్థయొక్క కార్యక్రమాలను విస్తృత పరుస్తామన్నారు. ఆపదలో ఉన్నవారు టోల్‌ఫ్రీ నెంబర్ ద్వారా సహాయం పొందవచ్చన్నారు. అనంతరం పండ్ల చెట్లను ,జ్యూట్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి(సాగర్) వైస్ ఎంపిపి దిలీప్‌రెడ్డి, రైతుబంధు సమితి అధ్యక్షులు అనంతరెడ్డి, వెంకటరమణ, సర్పంచులు గజ్జెల కోటిరెడ్డి, హనుంత్‌నాయక్,చెవుల రామయ్య,గుండ్లపల్లి సునీత వెంకటరెడ్డి,వీరయ్య, నగార గౌతమి,మాజి సర్పంచులు ఇండ్ల జానకి రాములు,ప్రసాద్, కోటి ,కరీం,కాంతారావు, మోహిన్ బాషా, ఫౌండేషన్ సభ్యులు చిరంజీవి,అశోక్,అజయ్,రవి,జగదీష్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జయశంకర్ సార్ జయంతి వేడుకలు

త్రిపురారం,6ఆగష్టు,ప్రభాతవార్త:

తెలంగాణ సిద్దాంతకర్త,ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ 89వ జయంతివేడుకలను ఆదివారం మండలంలోని పలు ప్రభుత్వ ,గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన



కార్యక్రమంలో ఎంపిపి అనుముల పాండమ్మ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిదంగా తహసీల్దార్ కార్యాలయంలో నాయబ్ తహసీల్దార్ గాదె సైదులు కార్యాలయంలో, స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు ఎస్‌కె.హుస్సేన్ ,ఎంపిఓ ధూపాటి భిక్షంరాజు, సీనియర్ అసిస్టెంట్ తాటి శ్రీనివాస్,మాధవిలత ,కలకొండ శివ,మంజుల కూతాటి చంద్రశేఖర్ , తదితరులు పాల్గొన్నారు.

## కదం తొక్కిన కాంగ్రెస్ నాయకులు

త్రిపురారం,6ఆగష్టు,ప్రభాతవార్త:

రాష్ట్ర కాంగ్రెస్ కమిటి పిలు పుమేరకు నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించే ధళితుల ఆత్మగౌరవ సభకు మండల కేంద్రంలో వివిధ గ్రామాలనుంచి వచ్చిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జిల్లా కాంగ్రెస్ పార్టీ సంయుక్త



కార్యదర్శి ఆలంపల్లి జానయ్య,జిల్లా పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కూరపాటి సైదులు,మండల అధ్యక్షులు అవిరెండ్ల వీరయ్య ఆధ్వర్యంలో ఆదివారం పార్టీ జెండాలు చేతబూని భారీ ర్యాలీ నిర్వహించారు.వారు మాట్లాడుతూ పార్టీకి ప్రజల్లో రోజురోజుకూ ఆధరణ పెరుగుతుందని ,పార్టీ శ్రేణులంతా సంఘటితంగా పనిచేస్తే అధికారం తమదే అన్నారు.మోటార్ సైకిల్ ర్యాలీతో నల్లగొండకు బయలుదేరారు. వెంకటరెడ్డి నరేష్, కోటేష్, నాగరాజు,సైదులు,వెంకటేశ్వర్లు, కార్తీక్, తదితరులు ఉన్నారు.

# మిర్యాలగూడ వార్త



## ఘనంగా జయశంకర్‌సార్ జయంతి వేడుకలు

మిర్యాలగూడ క్రైం, ఆగస్టు 6 ప్రభాతవార్త



తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్‌సార్ జయంతి సందర్భంగా మిర్యాలగూడ ఎంపిడిఓ కార్యాలయంలో ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిఓ వీరారెడ్డి, కార్యాలయ సూపరింటెండెంట్ పి.కరుణాకర్‌రావులు మాట్లాడుతూ జయశంకర్‌సార్ సమాజ స్థితిగతుల పట్ల అవగాహన పొంది ప్రతి ఒక్క వ్యక్తి చదువుకుంటేనే భాగవడుతారని, విద్య లేనిదే ఏ వ్యక్తి అయినా ముందుకు సాగలేడన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం శేషన్న, సీనియర్ అసిస్టెంట్ భరద్వాజ్, జూనియర్ అసిస్టెంట్ పోషయ్య, టెక్నికల్ టిఎ పురుషోత్తం, కార్యాలయ సిబ్బంది చంద్రకళ, సోవమ్మ, సిఐటియు జిల్లా కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్, జిపి సిబ్బంది మంద అనూక్, శివ, సైదులు తదితరులు పాల్గొన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో..మిర్యాలగూడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ప్రొఫెసర్ జయశంకర్‌సార్ జయంతి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రైతుసమితి మండల అధ్యక్షుడు గడగోజు ఏడుకొండల్, ఎఎంసి డైరెక్టర్ చిలుక విద్యాసాగర్, బిఆర్ఎస్ నాయకులు కొత్త వెంకటేష్, ఎండి షోయబ్, దినేష్, హరి, బిసి సంఘం నాయకులు మారం శ్రీనివాస్, నాగభూషణం, శ్రీనాథ్, మురళీయాదవ్, ఫయాజ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం..

మిర్యాలగూడ రూరల్, ఆగస్టు 6 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1986–88 సిఈసి గ్రూప్ పూర్వ విద్యార్థులు ఆదివారం స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సమ్మేళన కార్యక్రమాన్ని కళాశాలలోని కాన్ఫరెన్స్‌లో నిర్వహించారు. 36 ఏళ్ల అనంతరం కామర్స్ బోధించిన లెక్చరర్ కె.నర్సింహులును కళాశాలలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నర్సింహులు మాట్లాడుతూ మంచి పౌరులుగా, ఉద్యోగస్తులుగా వివిధ రంగాల్లో రాణించిన విద్యార్థులను అభినందించారు. మానవ విలువలను పెంపొందించాలని కోరారు. సుమారు 45మంది పూర్వ విద్యార్థులు హాజరై తమ గత మధుర స్మృతులను గుర్తు చేసుకొని భవిష్యత్‌లో కూడా తమ అనుబంధాలను కొనసాగించాలని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బిక్కి నరేందర్‌బాబు, పి.చందు, నర్సోజి, రేపాల శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, పాపయ్య, రేణుక, ఉషారాణి, వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

తడకమళ్ల(మిర్యాలగూడరూరల్), ఆగస్టు 6 ప్రభాతవార్త



మిర్యాలగూడ మండలం తడకమళ్లలో 1995–1996 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం అనాడు పదవ తరగతి విద్యనభ్యసించిన 40మంది విద్యార్థులు పాల్గొని అనాటి బాల్యస్మృతులను గుర్తు చేసుకున్నారు. తమకు విద్యాబోధన చేసిన గురువులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గులాం రసూల్, అచ్చిరెడ్డి, కొత్తపల్లి జోసఫ్, విద్యార్థులు రాచకొండ రవీందర్, ఓంకార్, నాగబాబు, సైదులు, సింగు సైదులు, రమేష్, గీత, చంద్రకళ, ఖలేదా తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన తెలంగాణ జన సమితి ప్రజా ఆశీర్వాద యాత్ర

**సూర్యాపేట రూరల్, ఆగస్టు 6 ప్రభాతవార్త**

ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతిని పురస్కరించుకుని ప్రజా ఆశీర్వాద యాత్రను ప్రారంభించామని తెలంగాణ జనసమితి నియోజకవర్గ ఇంచార్జి కునుకుంట్ల ధర్మార్జున్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మంది బలిదానాలతో, ఎన్నో పోరాటాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అమరుల ఆకాంక్షలు నెరవేరలేదన్నారు. తెలంగాణ వచ్చి 10 సంవత్సరాలు అవుతున్నా గడిచిన దళితులకు సూర్యాపేట నియోజకవర్గంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కాదు కదా కనీసం ఇండ్ల స్థలాలు కూడా ఇవ్వలేదని, తెలంగాణ ఉద్యమంలో ప్రత్యేక రాష్ట్రం, కొత్త జిల్లా నినాదంతో భాగంగా ఏర్పడిన సూర్యాపేట జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజి, కలెక్టరేట్ భవనం, స్వరాష్ట్ర నిర్మాణంలో భాగమేనన్నారు.



ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో యువతకు ఉపాధి కరువైందన్నారు. సూర్యాపేట నియోజకవర్గంలో 30 ఏళ్లుగా ప్రజా సేవలో ఉన్నామని, రానున్న ఎన్నికల్లో అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ సమితి పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.

## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

**సూర్యాపేట కల్చరల్, ఆగస్టు 6 ప్రభాతవార్త**

యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యంతో పాటు శారీరక, మానసిక ధారుడ్యాన్ని కలిగి ఉండుటకు దోహదపడుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్ వద్ద ప్రముఖ యోగా గురువు సిద్ధరాజు తపోధనగిరి స్వామిజి ఇటీవల పరమపదించడంతో ఆయన జ్ఞాపకార్థం భానుపురి ఉన్నత యోగా సాధన మండలి ఆధ్వర్య ంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో యోగా ఆధ్యాత్మికతకు, యోగాకు అనేక మంది ప్రాముఖ్యత ఇస్తున్నారనని ప్రతి ఒక్కరు యోగా నేర్చుకోవడానికి ప్రయత్నం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు సవరాల సత్యనారాయణ, బొమ్మిడి లక్ష్మీనారాయణ, ఖమ్మంపాటి రేణుబాబు, దేవరశెట్టి వెంకటేశ్వర్లు, చల్లమల్ల నర్సింహ, రామసాని వెంకటరెడ్డి, యామా రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## దీర్ఘ కవితల ఆవిష్కరణ

**కోదాడ రూరల్, ఆగస్టు 6 ప్రభాతవార్త**



పట్టణంలో ఆదివారం బహుజన బాహుటా నేను సావిత్రిభాయి పూలే మాట్లాడుతున్నాను దివ్య కవితల పుస్తకాలను తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ కుల వృత్తుల వారితో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల వృత్తుల వారి వద్దకు వెళ్లి వారితోనే ఈ పుస్తకాలను ఆవిష్కరింపజేసినట్లు, కుల వృత్తులకు ప్రభుత్వం ఏ మేరకు ప్రోత్సాహమిస్తుందో వారికి అవగతం చేసినట్లు తెలిపారు. బహుజన బావుటా దివ్య కవితలను వనపట్ల సుబ్బయ్య అనే కవి రాశారని, నేను సావిత్రి భాయి పూలే మాట్లాడుతున్న దివ్య కవితల పుస్తకాన్ని డాక్టర్ దామెర రాములు వ్రాయగా రాష్ట్ర వ్యాప్తంగా ఆవిష్కరించినట్లు తెలిపారు. ఈ రెండు పుస్తకాలు, కుల వృత్తుల వారితో పాటు ప్రజలను ఎంతో చైతన్యపరుస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమ విజయవంతానికి కవులు, రచయితలు, చేతివృత్తుల వారు, విద్యావంతులు, ప్రజాప్రతినిధులు ఎంతగానో సహకరించారని పేర్కొన్నారు. ఆదరణ కరువవుతున్న తెలంగాణ సాహిత్యం వెలుగు పథంలో పయనించేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి, విజయవాడ, గుంటూరు తదితర నగరాల్లో ఈ దివ్య కవితల పుస్తకాలను ఆవిష్కరించి తెలంగాణ సాహిత్య ప్రాధాన్యతను తెలియజేశామన్నారు. ఈ కార్యక్రమంలో వేముల వెంకటేశ్వర్లు, పుప్పాల కృష్ణమూర్తి, డాక్టర్ బ్రహ్మం, పాలూరి సత్యనారాయణ, రేపాకుల గురవయ్య, సట్టు నాగేశ్వరరావు, మాధవరావు, సత్యం, బడుగుల సైదులు, బొల్లు రాంబాబు, స్వామి, జార్జి తదితరులు పాల్గొన్నారు. గద్దర్‌కు నివాళి:

బాపూజి శాఖా గ్రంధాలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ప్రజా యుద్ధనౌక గద్దర్ మృతికి ప్రజా గాయకులు, రచయితలు గద్దర్ సంతాప సభను నిర్వహించారు. తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్య క్రమంలో తెర సాంస్కృతిక కళామండలి వ్యవస్థాపక అధ్యక్షులు వేముల వెంకటేశ్వర్లు, డాక్టర్ బ్రహ్మం, పాలూరి సత్యనారాయణ, సట్టు నాగేశ్వరరావు, రహీం, మీరా, పీర్‌సాహెబ్, గురవయ్య, సన్నీరు మురళి, మేకపోతుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పించిన నిరసన తెలిపిన జిపి కార్మికులు

**పెన్‌పహాడ్, ఆగస్టు 6 ప్రభాతవార్త**

స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట రాష్ట్ర సంఘం పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న గ్రామపంచాయితీ కార్మికుల నిరవధిక సమ్మె ఆదివారం 32వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ధనియాకుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ధనియాకుల శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు రణపంగ వెంకన్న, లావురు దూదియా, సహాయ కార్యదర్శిద విజయ్‌కుమార్, కందుకూరి పాండురంగయ్య, గుడిపూరి శ్రీను, నెమ్మాది వెంకటమ్మ, మామిడి లచ్చయ్య, బచ్చలకూరి వెంకన్న, నాగరాజు, గజ్జల నాగయ్య, ఉపేందర్, రమణ, సత య్యమ్మ, నీరజ, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు

## గడప గడపకు కాంగ్రెస్ పార్టీ యూత్ డిక్లరేషన్

**సూర్యాపేట రూరల్, ఆగస్టు 6 ప్రభాతవార్త**



గడప గడపకు తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నామని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 20 వేల పక్కా గృహాలు నిర్మించామని, ప్రస్తుత ప్రభుత్వ హయాంలో ఎన్ని గృహాలు నిర్మించి లబ్దిదారులకు అందజేశారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. పేదలకు రేషన్ కార్డులు, ఫించన్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇచ్చిన దాఖలాలు లేవని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, ఫించన్లు, రూ. 5 లక్షలతో పక్కా ఇళ్లు, రూ. 2 లక్షల రుణమాఫీ, భూమి లేని నిరుపేదలకు ఏడాదికి రూ. 12 వేలు అధికారంలోకి రాగానే అందజేస్తామని, పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, 18 ఏళ్ల యువతులకు ఎలక్ట్రిక్ బైక్‌లు అందజేసి యూత్ కమీషన్ ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమాల వేగుచుక్క బోయిన అంజయ్య

**సూర్యాపేట రూరల్, ఆగస్టు 6 ప్రభాతవార్త**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం తన జీవితాంతం పోరాడిన వేగుచుక్క బోయిన అంజయ్య అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఇమాంపేట గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్ బోయిన అంజయ్య 16వ వర్ధంతి కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ బోయిన అంజయ్య ఇమాంపేట గ్రామంలో నిరుపేద కుటుంబంలో పుట్టి గ్రామంలో దొరలు, భూస్వాముల దౌర్జన్యాలను చిన్నతనంలోనే చూసి దొరల పాలన అంతం కావాలంటే కమ్యూనిస్టుల ద్వారానే సాధ్యమవుతుందని నమ్మి సిపిఎం పార్టీలో చేరి ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ జిల్లా నాయకులుగా పని చేశారని తెలిపారు. కొన్ని అనివార్య కారణాలతో పార్టీని వీడినా చనిపోయేంత వరకు కమ్యూనిస్టుగా జీవించారని అన్నారు. ఇమాంపేట గ్రామ సర్పంచ్‌గా ఎన్నికై గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంలో అంజయ్య చేసిన కృషి ఎనలేనిదన్నారు. అనంతరం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గ్రామ సర్పంచ్ పాముల ఉపేందర్, మాజీ సర్పంచ్ బోయిన ఝాన్సీ, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వీరబోయిన రవి, కొప్పుల రజిత, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బోయిన పృథ్వీరాజ్ యాదవ్, గ్రామ నాయకులు నగిరే అన్వేష్, ఉపేందర్, గుండాల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.




## ప్రజా గాయకుడు గద్దర్ అకాల మృతి ప్రజా ఉద్యమాలకు తీరనిలోటు

**మోతె, ఆగస్టు 6, ప్రభాతవార్త:**

ప్రజా యద్ధనౌక గాయకుడు, ప్రజా ఉద్యమకారులు గద్దర్ అకాల మరణం ప్రజా ఉద్యమాలకు తీరనిలోటు అని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపెల్లి సైదులు ఆదివారం ఒక ప్రకటనలో సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన జీవితాంతం పాటే ప్రాణంగా నమ్మి తన ఆట పాట ద్వారా ప్రజలను కదిలించి అనేక ప్రజా ఉద్యమాలను నిర్మించారని గుర్తు చేశారు. నాటి నక్సల్బరీ పోరాటం నుండి ప్రత్యేక తెలంగాణ సాధన వరకు ఆయన నిర్మించిన అనేక పోరాటాలు మరువలేనివని అన్నారు. 75 సంవత్సరాల వయస్సులోనూ పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఆట పాటల ద్వారా ప్రజలను చైతన్యం చేశారని అన్నారు. ఆయన మరణం కమ్యూనిస్టు ఉద్యమాలకు, వామపక్ష ఉద్యమాలకు, సామాజిక పోరాటాలకు తీరనిలోటని అన్నారు. గద్దర్ మరణించినప్పటికీ ఆయన రాసిన పాటలు ప్రజల గుండెల్లో ఎల్లప్పుడూ నిలిచి ఉంటాయన్నారు. తన పాట ద్వారా అనేక ప్రభుత్వాలను ప్రశ్నించిన చరిత్ర గద్దర్‌కు దక్కిందన్నారు. గద్దర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలియజేస్తూ వారికి జోహార్లు అర్పిస్తున్నామన్నారు.

## జయశంకర్‌సార్ ఆశయాలను సాధించాలి

**మోతె, ఆగస్టు 6, ప్రభాతవార్త:**



తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం నిరంతరం పరితపించిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని ఎంపీడీవో వెంకటాచారి అన్నారు. జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఆదివారం మండల పరిషత్ కార్యాలయంలో జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ హరిసింగ్ నాయక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

**మోతె, ఆగస్టు 6, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని సిరికొండ గ్రామంలో తెలంగాణ భవన, ఇతర నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమ మండలి సీఎస్‌సీ హెల్త్ కేర్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. తెలంగాణ భవన ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమం బోర్డు గుర్తింపు కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి ఉచితంగా 52 రకాల ఉచిత ఆరోగ్య పరీక్షలు రక్తపోటు, షుగర్, చెవి వినికిడి, కంటిచూపు, ఊపిరితిత్తుల పనితీరు ఈసీజీగుండె పరీక్షలు వంటి పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో సీఎస్‌సీ హెల్త్ కేర్ హైదరాబాద్ మాస్టర్ ట్రైనర్ ఆనంద్, క్యాంప్ కోఆర్డినేటర్ నజీర్, డాక్టర్ భరత్, గ్రామసర్పంచ్ నూకల సావిత్రమ్మ, ఉపసర్పంచ్ బోర్ర మధు, పంచాయితీ కార్యదర్శి నాగలక్ష్మీ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పోస్టాఫీసుల్లో జాతీయ జెండాల విక్రయం

**పెన్‌పహాడ్, ఆగస్టు 6 ప్రభాతవార్త**

హర్ ఘర్ తిరంగా 2.0లో భాగంగా తపాలా శాఖ ఆధ్వర్యంలో ప్రతి పోస్టాఫీస్‌లో జాతీయ జెండాలను విక్రయించనున్నట్లు హుజూర్‌నగర్ సబ్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ జి. సందీప్ తలెఇపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జాతీయ జెండా కావాల్సిన వారు పోస్టాఫీస్‌కు వెళ్లి రూ. 25 చెల్లించి జాతీయ జెండాను కొనుగోలు చేయవచ్చన్నారు. పోస్టాఫీస్‌కు వెళ్లలేని వారు ఆన్‌లైన్‌లో సదరు వెబ్‌సైట్‌లో ఆగస్టు 12వ తేదీ వరకు బుకింగ్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకున్న వారికి పోస్టాఫీస్ పోస్ట్‌మేన్‌లు చేసే బటా ్వడా ద్వారా జెండాను బుకింగ్‌దారులు పొందవచ్చన్నారు.

# ఉద్యతంగా మారుతున్న కార్మికుల ఆందోళనలు

*గుండాల ప్రభాతవార్త:*

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని గత నెల రోజులుగా గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన ఆందోళన కార్యక్రమాలు రోజురోజుకు ఉధృతంగా మారుతున్నాయి. దీంతో గ్రామాల్లో ఎక్కడ చెత్త అక్కడే పేరుకుపోయి గ్రామాలు మురికి కూపంగా తయారవుతున్నాయి. ఫలితంగా ఇటీవల కురిసన భారీ వర్షాలతో అంటు వ్యాధులు ప్రబలే అవకాశాలు కనిపిస్తున్నాయి. కాగా గుండాల మండలంలో గ్రామపంచాయతీ కార్మికులు గత నెల రోజులుగా నిర్వహిస్తున్న సార్వత్రిక సమ్మె కారణంగా గ్రామాల్లో వీధులన్నీ చెత్తాచెదారంతో పేరుకపోతుండడంతో కొన్ని గ్రామాల సర్పంచులు ప్రైవేటుగా రోజువారి దినసరి కొంతమంది కూలీలను ఏర్పాటు చేసి శుభ్రం చేసే ప్రయత్నం చేస్తున్న ఆశించిన స్థాయిలో పనులు జరగడం లేదు. కనీసం నిండు వర్షాకాలంలో నీళ్ల పెట్టే నాథుడే కరువ్వడంతో ప్రజలు బిక్కుబిక్కుమంటు కాలం వెళ్లదీయాల్సి న దుస్థితి గ్రామాల్లో నెలకొన్నది. దీనికంతటికి ప్రధాన కారణం గ్రామపంచాయతీ పర్యవేక్షణలో పనిచేసే పంపు డ్రైవర్ సైతం గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెలో భాగంగా ఆందోళన కొనసాగుతున్నారు. కొన్ని గ్రామాల సర్పంచులు పంపు డ్రైవర్ల అవతారం ఎత్తి ప్రజల దాహార్తిని తీర్చాల్సి న పరిస్థితి గ్రామాల్లో నెలకొన్నది. దీనికి తోడు ప్రభుత్వ పాఠశాలల్లో చెత్తాచెదారం పేరుకుపోయి అపరిశుభ్రంగా నెలకొన్న పట్టించుకునే నాథుడే కరువ్వడంతో పాఠశాల విద్యార్థులు నరకయాతన అనుభవిస్తున్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న ఆందోళన కార్యక్రమాలను చర్చల ద్వారా పరిష్కరించే మార్గాలు అన్వేషించి గ్రామాల్లో లోపించిన పారిశుద్ధ్యం పనులను తిరిగి పునరుద్ధరించాలని ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఉద్యమ ద్రోహులు తెలంగాణను పరిపాలిస్తున్నారు

**-అగ్రవర్ణ పార్టీలను పెట్టుబడిదారులు నడిపిస్తున్నారు**

**-కులాల మధ్య ఓట్ల బదాలాయింపు జరగాలి**

*రాజాపేట ప్రభాతవార్త:*

మద్యం దుకాణాలు ద్వారా వచ్చిన డబ్బులతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నడుస్తుందని, తెలంగాణ రాష్ట్రాన్ని తాగుబోతుల రాష్ట్రంగా సీఎం కేసీఆర్ మార్చారాన్ని ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ దాసరి అజయ్‌కుమార్ యాదవ్ అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం రాజాపేట మండల కేంద్రంలోని ప్రెసిడెన్సీ స్కూల్‌లో ప్రజా పార్టీ రాష్ట్ర కార్యదర్శి పెంట రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా పార్టీ ఆలేరు నియోజకవర్గ స్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా ప్రజా పార్టీ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్‌కుమార్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ ద్రోహులు అందరిని సీఎం కేసీఆర్ తన ప్రక్కన్న చేర్చుకొని మంత్రి పదవులు ఇవ్వడం దురదృష్టకరమన్నారు. తెలంగాణ ఉద్యమంలో అమరవీరులైన అమరవీరుల ఆశయాలను సీఎం కేసీఆర్ తుంగలో తొక్కారన్నారు. ప్రజా పార్టీ అధికారంలోకి వస్తే యాదాద్రి భువనగిరి జిల్లాకు బెల్లి లలిత పేరు పెడతామన్నారు. బెల్లి లలిత జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాలల్లో చేర్చాలన్నారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను పెట్టుబడుదారులు నడుపుతున్నారన్నారు. బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు బీసీ డిక్లరేషన్‌ల పేర్లతో బీసీ ప్రజలను మోసం చెయ్యాడానికి కుట్రలు పన్నుతున్నారన్నారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఏడు దశాబ్దాల నుంచి బీసీలను పట్టించుకోలేదన్నారు. నేటికీ కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రి శాఖ పదవి లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీ కులగణన చేయడం లేదన్నారు. బీసీలకు ప్రధానంగా కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, అగ్రవర్ణ నాయకత్వంలో పనిచేస్తున్న పార్టీలన్నీ బీసీలను మోసం చేశాయన్నారు. ప్రజాపార్టీ బీసీలకు 70 అసెంబ్లీ స్థానాలు కేటాయింపు, బీసీని ముఖ్యమంత్రి చేస్తామన్నారు. పేద ప్రజల ఎజెండానే ప్రజా పార్టీ ఎజెండా అన్నారు. ప్రజా పార్టీ అధికారంలోకి వస్తానే పేద ప్రజల కష్టాలు పోతయాన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు అంజి యాదవ్, స్టేట్ మీడియా కన్వీనర్ ప్రశాంత్ యాదవ్, రాజాపేట మండల అధ్యక్షుడు ఈశ్వర్, ప్రజా పార్టీ నాయకులు పెంట సత్యనారాయణ, బీమేష్ ముదిరాజ్, రేగొండ సురేష్, బర్ల చంద్రయ్య యాదవ్, రంగా నరేష్ గౌడ్, మోతె మల్లేష్, రాయపురం సంజీవ, వి.యాదగిరి, బీసీ, ఎస్సీ, ఎస్టీ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రిడేషన్ కార్డు లేకున్నా జర్నలిస్టులందరికీ ఇండ్ల నిర్మాణం, రూ.10వేలు భృతి

*రాజాపేట ప్రభాతవార్త:*

ప్రజా పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అక్రిడేషన్ కార్డుతో సంబంధం లేకుండా ఇళ్ల స్థలాలు కేటాయించి ఇంటి నిర్మాణం చేపడతామని, ప్రతి జర్నలిస్టుకు రూ.10వేలు భృతిని చెల్లించనున్నట్లు ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్‌కుమార్ యాదవ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రెసిడెన్సీ స్కూల్‌లో ప్రజా పార్టీ రాష్ట్ర కార్యదర్శి పెంట రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా పార్టీ ఆలేరు నియోజకవర్గ స్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సందర్భంగా ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ అజయ్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకంగా ఉన్నప్పటికీ భద్రత కరువై ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించి జర్నలిస్టులకు అన్యాయం చేశారన్నారు. ఇప్పటికైనా జర్నలిస్టులందరికీ ఇళ్ల నిర్మాణం చేపట్టి, భృతిని చెల్లించాలని కోరారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఈ విషయాన్ని కూడా పొందుపరచనున్నట్లు ఆయన ప్రకటించడంతో రాజాపేట మండల జర్నలిస్టు



అసోసియేషన్ అధ్యక్షులు ఉప్పల రమేష్ దాసరి అజయ్‌కుమార్‌ను సన్మానించారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న జర్నలిస్టులను రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అజయ్‌కుమార్, పెంట రమేష్‌లు శాలువాతో సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు అంజి యాదవ్, స్టేట్ మీడియా కన్వీనర్ ప్రశాంత్ యాదవ్, రాజాపేట మండల అధ్యక్షుడు ఈశ్వర్, ప్రజా పార్టీ నాయకులు పెంట సత్యనారాయణ, బీమేష్ ముదిరాజ్, రేగొండ సురేష్, బర్ల చంద్రయ్య యాదవ్, రంగా నరేష్ గౌడ్, మోతె మల్లేష్, రాయపురం సంజీవ, వి.యాదగిరి, బీసీ, ఎస్సీ, ఎస్టీ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# హాలియాలో దోబి గార్డ్‌ను నిర్మించాలి

*హాలియా, ప్రభాతవార్త. అగస్టు 6:*

హాలియా మున్సిపాలిటీలో దోబి గార్డ్ కమ్యూనిటీ హాల్ స్థలం కేటాయించి నిర్మాణం చేపట్టాలని ఐలమ్మ రజక సేవా సంఘం సాగర్ నియోజకవర్గ అధ్యక్షులు ఎడారి నరేష్ డిమాండ్ చేశారు. అదివారం హాలియాలోని అంద్రా బ్యాంక్ కాంప్లెక్స్‌లో రజక వృత్తిదారుల లాండ్రీ షాపుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రజక వృత్తిదారుల పనికి తగ్గ పైకం రెట్లు పట్టికపై ఏకగ్రీవంగా తీర్మానించినట్లు తెలిపారు. అదే విధంగా హాలియా మున్సిపాలిటీ దిన దినాభివృద్ధి జన సందోహంతో నియోజకవర్గానికి వెన్నుముక లాంటి హాలియా మున్సిపాలిటీలో దోబి గార్డ్ లేకపోవడంతో కుల వృత్తి మహిళలు వాగు వంకలకు, పెద్ద కాల్వలకు భయంతో బట్టలు ఉతకడానికి పోవడానికి భయపడుతూన్నరన్నారు. ప్రభుత్వం చొరవ చూపి దోబి గార్డ్ కంప్యూటీ హాల్ స్థలం కేటాయించి నిర్మాణ చేపట్టాలని కోరారు. ప్రభుత్వం రజకులకు ఉచిత కరెంటగు 250 యూనిట్లు అందించడం అలాగే దోబి సేవల జీవో ఐలమ్మ జయంతి ప్రభుత్వ పరంగా నిర్వహించడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.



కార్యక్రమంలో మండల అధ్యక్షులు నారాయణదాసు అంజయ్య, పట్టణ అధ్యక్షులు జూపల్లి కృష్ణ, అనుముల ప్రీను, రెబెల్లి వెంకటయ్య, టేకు శ్రీను, దుండిగళ్ల వెంకటేశ్వర్లు, అనుముల మహేష్, పగిళ్ల నాగరాజు, అనుముల అనిల్, అనుముల నరేష్, జానకిరాములు, వెంకన్న, మహేష్, నల్లగంతుల లక్ష్మమ్మ, కృష్ణవేణి, నిర్మల, రేణుక, అంజమ్మ, ధనమ్మ, లక్ష్మమ్మ, కోటమ్మ, మమత తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి భువనగిరి వార్త

# గద్దార్ మృతిపట్ల బీఆర్ఎస్ఎస్ సంతాపం

*మోత్కూరు ప్రభాతవార్త:*



తెలంగాణ మలిదశ ఉద్యమంలో పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న గణమా అంటూ తన పాటతో తెలంగాణ ప్రజలను చైతన్యం చేసి ఉర్రుతలాడించిన తొలి, మలి దశ ఉద్యమకారులు అకాల అస్తమించిన బహుజన పోరు బిడ్డ గద్దర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి(బిఆర్ఎస్ఎస్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం మోత్కూరులో స్థానిక శ్రీకాంత్ చౌరస్తా వద్ద ఆయన త్రపటానికి బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. గద్దర్ తన చిన్నతనం నుంచే ఉద్యమ అవార్చుకొని పేద ప్రజలకు నిరంతరం శ్రమిస్తూ, తన దైన శైలీలో పాటలు పాడుతూ జన గద్దర్ అని పేరు తెచ్చుకున్నారన్నారు. తెలంగాణ జన నాట్యమండలిలో వ్యవస్థాపక కమిటీ సభ్యులుగా పని చేశారన్నారు. ప్రతి నిత్యం ప్రజల శ్రేయస్సు కొరకే శ్రమించిన ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు నిమ్మల శ్రీనివాస్ యాదవ్, స్థానిక నాయకులు లాధినేని సోమేశ్వర్, ఎర్రబెల్లి ముత్తయ్య, కురిమిళ్ల నరేష్, లాధినేని సోమేశ్వర్, బుంగ నవీన్, తీగల యాదగిరి నర్సింహ్మా, మంగమ్మ, వప్రజమ్మ, యాదమ్మ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ జీవితం యువతకు స్ఫూర్తిదాయకం: పీఆర్‌టీయు టీఎస్

*హాలియా, ప్రభాతవార్త. అగస్టు 6:*



అచార్య జయశంకర్ జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పీఆర్‌టీయు టీఎస్ రాష్ట్ర ఉపాధ్యాక్షులు మందా సైదులురావుగతౌమ్ అన్నారు. అదివారం అచార్య జయశంకర్ 89వ జయంతి కార్యక్రమాన్ని అనుముల మండల పీఆర్‌టీయు టీఎస్ అధ్వర్యంలో జిల్లా ఉపాధ్యాక్షులు పాంపాటి అరవింద్ అధ్యక్షతన హాలియాలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిచారు. అనంతరం మాట్లాడుతూ 1969 తెలంగాణ ఉద్యమంలో, నాన్ ముల్కీ ఉద్యమంలో, సాంబర్ ఇండ్లీ గోబ్యాక్ ఉద్యమంలో, తెలంగాణ మలిదశ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించారని, ప్రత్యే తెలంగాణ రాష్ట్ర సాధణ కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప అదర్శమైన మేదావి, పోరాట యోధుడని కొనియాడారు. కార్యక్రమంలో పెద్దగూడెం జిల్లా పరిషత్ ఉన్నత ఎ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చీదళ్ల శ్రీనివాస్, మారం రవీందర్, కుంచం హర్షవర్ణ్, కొండూరు వెంకటేశ్వర్లు, చిట్టిపోలు శ్రీనివాస్‌లు, షంషోద్దీన్, చిట్టిపోలు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయంలో జయశంకర్ జయంతి

*హాలియా, ప్రభాతవార్త. అగస్టు 6:*



అనుముల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అదివారం అచార్య జయశంకర్ 89వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అనుముల మండల ఎంపీపీ సుమతిపురుషోత్తం జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో అర్.ఐ. శంకర్, రాములు, మండల సిబ్బంది , కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

*తుంగతుర్తి 06 (ప్రభాతవార్త)*

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపిపి గుండగాని కవిత రాములుగౌడ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే నివాసంలో తాటికొండ సీతయ్య, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి గుండగాని కవిత రాములుగౌడ్, గ్రంథాలయంలో చైర్మెన్ గోపగాని రమేష్‌గౌడ్ ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. జయశంకర్ సార్ తన జీవితాన్ని మొత్తం తెలంగాణ ఏర్పాటు కోసం అంకితం చేసిన మహనీయుడని కొనియాడారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయ సాధన కోసే సిఎం కెసిఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి జయశంకర్ సార్ పేరు మీద జిల్లా మరియు వ్యవసాయ యూనివర్సిటీకి పేరు పెట్టి గొప్పగా కీర్తించుకోవడం జరిగిందన్నారు. తెలంగాణ సాధనకై ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్



ఎంపిపి మట్టపల్లి శ్రీశైలం యాదవ్, కటకం వెంకటేశ్వర్లు, దేవాలయ చైర్మెన్ ముత్యాల వెంకటేశ్వర్లు, గ్రంథాలయ పాలకులు రంగారావు, సూర్య తండా సర్పంచ్ యాకునాయక్, తునికి సాయిలు, పులుసు వెంకటనారాయణ, చెరుకు పరమేష్, సూరయ్య, జలందర్, శ్రీనివాస్, బొంకూరి జలందర్, ఎల్లయ్య, శ్రీను, మల్లేష్, వెంకన్న, ఎ.వెంకన్న, కృష్ణ, మల్లేష్, గ్రంథాలయ సిబ్బంది సోమయ్య, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

*తిరుమలగిరి 06 (ప్రభాతవార్త)*

తిరుమలగిరిలోని మున్సిపాల్టీ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బత్తుల శ్రీనివాస్, పత్తెపురం సరిత, గిలకత్తుల ప్రియలత, కుదురుపాక శ్రీలత, కార్యాలయ మేనేజర్ బుచ్చిబాబు, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత లోపంతో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో పేద ప్రజలు ఉండేది ఏలా

*నూతనకల్ 06 (ప్రభాతవార్త)*

పేద ప్రజలకు ఇచ్చే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నాణ్యత లోపంతో ఉండడంతో ప్రజలు ఉండేది ఏలా అని బిజెవైఎం కార్యదర్శి సంకినేని వరుణ్‌రావు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించి అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్నప్పటికి ఇప్పటి వరకు అర్హులైన పేద వారికి డబుల్ బెడ్ రూమ్ ఇచ్చిన దాఖలాలు లేవని అన్నారు. నిర్మించిన ఇండ్లలో పూర్తిగా నాణ్యత లోపం ఉందని అన్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన అందరికి ఇవ్వకుండా ఆ కట్టిన ఇళ్లను చూపెట్టి మళ్లీ అధికారంలోకి



రావడానికి ప్రయత్నిస్తున్నారని దీనిని నియోజకవర్గ ప్రజలు గమనించి బిఆర్ఎస్ పార్టీ నాయకులకు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లెపాక సాయిబాబా, మద్ది సంజీవరెడ్డి, బిజెపి, బిజెవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా ఆరాధ్య ఫౌండేషన్

*నాగారం 06 (ప్రభాతవార్త)*




నిరుపేదలకు ఆరాధ్య ఫౌండేషన్ అండగా ఉంటుందని ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్ తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్ అన్నారు. మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామానికి చెందిన దుర్శోజు సోమయ్య పేద కుటుంబమని తెలుసుకొని ఆరాధ్య ఫౌండేషన్ సొంత ఖర్చులతో ఇల్లు నిర్మాణం పూర్తి చేశారు. ఆదివారం గృహప్రవేశ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ పేదల కష్టసుఖాలను తెలుసుకొని వారికి బాసటగా నిలిచేందుకు ప్రవేశపెట్టిన సంస్థయే ఆరాధ్య ఫౌండేషన్ అని అన్నారు. పేదలకు సేవ చేయడంలో ఉన్న సంతృప్తి ఎందులోను దొరకదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుంటపల్లి సుధాకర్, ఆరాధ్య ఫౌండేషన్ మండల అధ్యక్షుడు మధుసుదన్‌రెడ్డి, ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు ఎలేందర్, నాగరాజు, ప్రసాద్, సురేష్, వెంకన్న, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

*తిరుమలగిరి 06 (ప్రభాతవార్త)*

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ నాయకులు తుంగతుర్తి నియోజకవర్గ టికెట్ ఆశిస్తున్న భాషపంగు భాస్కర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు బిఆర్ఎస్ పార్టీ పట్ల అసంతృప్తిగా ఉన్నారని, కాంగ్రెస్ పార్టీ పట్ల అనుకూలంగా ఉన్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 65 నుండి 70 సీట్లు సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తప్పకుండా అమలు చేస్తుందని చెప్పారు. రైతులకు ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ, నిరుద్యోగ భృతి, పెన్షన్ల పెంపు, ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేస్తుందని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి పోలీస్ వ్యవస్థను అడ్డం పెట్టుకోని మాట్లాడితే కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గంలో ఎవరికి టికెట్ ఇచ్చిన గెలుపు కోసం సమన్వయంతో పనిచేస్తామని అన్నారు. పత్తెపురం విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## హైదరాబాద్‌లో స్మశాన వాటిక కోసం సుమారు వంద ఎకరాలు ప్రకటించడం హర్షణీయం

*నూతనకల్ 06 (ప్రభాతవార్త)*



తెలంగాణ రాష్ట్రంలో ముస్లింల కొరకు హైదరాబాద్‌లో స్మశాన వాటిక కోసం సుమారు 100 ఎకరాలు ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదివారం జరిగిన శాసన సభ సమావేశంలో ప్రకటించడం హర్షణీయమని మండల పరిషత్ కో ఆప్షన్ మెంబర్ అబ్బాస్ అలీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అదనంగా 7000 మసీదుల మౌజం ఇమామ్‌లకు రూ.5000 చొప్పున జీతాలు ప్రకటించడం మరియు సాంక్షన్ చేయడం చాలా సంతోషదాయకం. అంతేకాకుండా తెలంగాణ ప్రభుత్వం సెక్యులర్ ప్రభుత్వం అని కెసిఆర్ నిండు సభలో ప్రకటించడం ముస్లింలకు గౌరవ సూచికగా నిలుస్తుందని తెలిపారు.

## ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలకు అనుగుణంగా యువత ముందుకు సాగాలి

*వలిగొండ, (ప్రభాతవార్త) :*



తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలకు అనుగుణంగా యువత ముందుగా సాగాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మరియు రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక శ్రీవెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఆయన విగ్రహం వద్ద బిఆర్ఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఎమ్మె లింగస్వామి అధ్యక్షతన ఏర్పాటు ఏసిన ప్రొఫెసర్ జయశంకర్ 89వ జయంతి వేడుకలను ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్ని ప్రొఫెసర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం ఆయన కల అని, తెలంగాణ రాష్ట్ర ఏర్పడే దాక ఆయన లేకపోవడం దురదుష్టకరమని, ఆయన ఆశయాలను నెరవేర్చాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం.రత్నయ్య, కొండూరువెంకటేశం, ఆయిటి పాముల సత్యనారాయణ, ప్రభాకర్, ఎమ్మె మల్లేశం, లక్ష్మయ్య, పబ్బు వెంకటరమణ, శెట్టయ్య, కళ్ళెం మారయ్య, పొలెపాక జానకిరాములు, భిక్షపతి, సత్యనారాయణ, ఎక్కలదేవి, శ్రీనివాస్, మహ్మద్, అఫ్రోజ్, ముక్తర్ పాషా, మైసొళ్ళ సురేష్, బూడిద భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన రమేష్‌గౌడ్

*చౌటుప్పల్, ఆగస్టు 6 (ప్రభాతవార్త)*

చౌటుప్పల్ మున్సిపాలిటీకి చెందిన పెద్దగోని రమేష్‌గౌడ్ ఆదివారం తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మాణిక్ ఠాక్రె, ఏఐసిసి కార్యదర్శి రోహిత్ చౌదరిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## వాటర్ క్యాన్‌లను పంపిణీ చేసిన బీఆర్ఎస్ పార్టీనాయకులు

*యాదగిరిగుట్ట, (ప్రభాతవార్త) :*

యాదగిరిగుట్ట మండలం పెద్దకందుకూర్ గ్రామంలో సుమారు 500ల మంచి నీటి వాటర్ క్యాన్‌లను బిఆర్ఎస్ నాయకులు ఆలేరు మాజీ ఏఎంసీ చైర్మన్ మరియు యాదగిరిగుట్ట మాజీ ఎంపీపీ గడ్డమీది స్వప్న రవీందర్‌గౌడ్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డీసీసీబీ చైర్మన్ అండ్ రాష్ట్ర టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి చేతులమీదుగా వాటర్ క్యాన్‌లను పంపిణీ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జడ్పీటీసీ తోటకూరి అనురాధ వీరయ్య, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కర్రె వెంకటయ్య, మండల పార్టీ సెక్రటరి జనరల్ శ్రీనివాస్, రైతు బంధు గ్రామ అధ్యక్షులు ముత్యాలు, సీనియర్ నాయకులు రమేష్, టీఆర్ఎస్ కార్మిక విభాగం కంపెనీ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్, ఆదాం, గ్రామ శాఖ అధ్యక్షులు సత్యనారాయణ, పాల సంఘం చైర్మన్ ఉపేందర్, కార్మిక విభాగం మండల అధ్యక్షులు గుండ్లపల్లి సత్యనారాయణ, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జయశంకర్ సార్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

*మోత్కూరు, (ప్రభాతవార్త) :*

తెలంగాణ సిద్ధాంత కర్త, ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ సార్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి (బీఆర్ఎస్ఎస్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్‌గౌడ్ పిలుపునిచ్చారు. మోత్కూరులో ఆచార్య జయశంకర్ 89వ జయంతి సందర్భంగా జయశంకర్‌సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ .. స్వరాష్ట్రంలో కీలకపాత్ర పోషించిన జయశంకర్ సార్ మలిదశ ఉద్యమానికి నాటి ప్రతిపక్ష నేత కేసీఆర్‌కు వెన్నంటి ఉండి తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. బీఆర్ఎస్ఎస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ు రమేష్, స్థానిక బీసీ రిజర్వేషన్ సాధన సమితి నాయకులు సోమేశ్వర్, వెంకన్న, ఎస్వామి, రాజు, , తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి క్యాన్‌ల పంపిణీ

*యాదగిరిగుట్ట, (ప్రభాతవార్త) :*



యాదగిరిగుట్ట మండలం కేంద్ర రామాజీపేట గ్రామంలో బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య సహకారంతో ఆదివారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కుండే సిద్దులు ఆధ్వర్యంలో ఇంటింటికి మంచినీటి క్యాన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిద్దులు మాట్లాడుతూ .. బీర్ల ఐలయ్య సేవలు మహా అద్భుతమని కొనియాడారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్తలకు కుటుంబానికి అండగా ఉంటున్నారని హర్షం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికలలో ఐలయ్యను అసెంబ్లీకి పంపాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మొగిలిపాక నరేష్, యూత్ అధ్యక్షులు కృష్ణస్వామి,, నమిల కేశవులు, మిగిలిపాక శంకర్, నమిలే శ్రీశైలం, అరె జహంగీర్‌గౌడ్, నరేష్, నవీన్‌గౌడ్, కొక్కొండ ఉపేందర్, మొగిలిపాక శివ, తదితరులు పాల్గొన్నారు.




# సాగర్ ఆయకట్టుకు నీరు విడుదల చేయాలి

నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 6 ప్రభాతవార్త

నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ ద్వారా వానాకాలం పంటకు సాగునీరు విడుదల చేయాలని హుజూర్‌నగర్ శాసనసభ్యులుశానంపూడి సైదిరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం జరిగిన శాసనసభ సమావేశాలలో నియోజకవర్గంలోనెలకొన్న పలు సమస యలను అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. సాగర్ ఆయకట్టు ప్రాంతంలో జూన్ నెలలోరైతులు బావులు, బోర్లు ఆధారం చేసుకొని నాట్లు వేసుకున్నారని, అంతేగాకుండా సాగర్ జలాశయానికి వరద నీరు వస్తున్నందున ప్రస్తుత వానాకాలం పంటలో రైతులు సాగు చేసిన పంటకు నష్టం వాటిల్లకుండా సాగునీరు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. హుజూర్‌నగర్ నుంచి దాచేపల్లి వెళ్లే రహదారిని నాలుగు లేన్ల రహదారిగావిస్తరించి నిర్మించాలని కోరారు. విజయవాడ- హైద్రాబాద్ రహదారిలో ఏ విధమైన వాహనాల రద్దీ ఉంటుందో అదే స్థాయిలో ఈ రహదారి కూడా రద్దీగా ఉంటుందన్నారు. మట్టపల్లి వద్ద కృష్ణానది వంతెన పైనుంచి రాకపోకలుప్రారంభమైనందున ఈ ప్రాంతం నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భారీ ఎత్తున వాహనాలు రవాణా రాకపోకలు జరు గుతున్నాయన్నారు.



ఈ నేపథ్యంలో రహదారి విస్తరణ చేయాలని సభ దృష్టికి తీసుకు వచ్చారు. గతంలో ఏ ప్ర భుత్వం చేయని విధంగా పోడు భూముల సమస్యలను పరిష్కరించడం సం తోషకరమని అందుకు ముఖ్యమంత్రి కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలు పు తున్నామన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో రాష్ట్రంలో అధికశాతం పోడు భూ ముల సమస్య ఉందన్నారు. 7333 పోడు రైతులు ఉండగా 84 దరఖాస్తులకు మా త్రమే అనుమతి లభించింద న్నా రు. 1485 దరఖాస్తులు మాన్యువల్‌గా దరఖాస్తు చేసుకోవాలని రెవెన్యూ అధికారులు వెల్లడించినప్పటికీ గడు వు దాటిపోయిందన్నారు. ప్రభుత వ్ం గమనించి ఈ సమస్య పరిష్కరించాలని కోరారు.

## సేవకుడిగా వస్తా దీవించండి: బీర్ల ఐలయ్య

ఆలేరు, ఆగస్టు 6, ప్రభాతవార్త:

ఆలేరు నియోజకవర్గ ప్రజలకు నాయకుడిగా కాదు సేవకుడిగా వస్తా దీవించండి అని ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య కోరారు. ఆదివారం ఆలేరు మున్సిపల్ 6వ వార్డు బహదూర్‌పేటలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వట్టిపల్లి సిద్ధిమల్లయ్య ఆధ్వర్యంలో, యువకులు పర్శి నరేష్, గజరాజు ప్రకాశ్, నీలం కార్తీక్, పవన్, అయిలయ్య సమక్షంలో 200ల మందితో పెద్ద ఎత్తున, మహిళలు కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు. అనంతరం అంగడి ఆంజనేయులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకుంటున్నారని తెలంగాణ వస్తే మన పిల్లలకు భవిష్యత్తులో ఉద్యోగాలు వస్తాయని మన బతుకులు మారుతాయని, కానీ కేసీఆర్ కుటుంబమే బాగుపడుతుందని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ రాక్షస పార్టీ అని ఆ పార్టీని బొందపెట్టాలని



అన్నారు. అనంతరం 6వ వార్డు అద్యక్షులు అంగడి ఆంజనేయులు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గందమాల అశోక్, పట్టణ అద్యక్షులు ఎంఏ ఏజాజ్, మండల అద్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు రాజు, మాజీ సర్పంచ్ కుళ్ల నర్సింహులు, వట్టిపల్లి సిద్ధిరాజు, వినయ్, సంగి మైసయ్య, ఎగ్గిడి శ్రీశైలం, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిగిర విద్యాసాగర్, జిల్లా మహిళా అధ్యక్షులు నీలం పద్మ, వెంకట స్వామి, వల్లపు ఉప్పలయ్య, యూత్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి కర్రే అజయ్, పర్రె రమేస్, బంద్రు జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జయశంకర్‌సార్ జయంతి

నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 6 ప్రభాతవార్త

తెలంగాణ మలిదశ ఉద్యమ సిద్దాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని ఆదివారం నేరేడుచర్లలో ఘనంగా నిర్వహించారు. ఆయా కారా యలయాలలో జయశంకర్ చిత్రపటాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ చందమళ్ల జయబాబు, మండల పరిషత్ కార్యాలయంలో ఇంఛార్జ్ ఎంపిడివో విజయకుమారి, ఏపివో శేఖర్, శాఖ గ్రంధాలయంలో గ్రంధాలయ అభివృద్ధి కమిటి చైర్మన్ గుర్రం మార్కండేయులు, ఉపాధ్యక్షులు నాగండ్ల వెంకటేశ్వరరావు, గోపగాని మారయ్య, పిల్లలమర్రి పుల్లారావు, నక్క గిరి, షేక్ బషీర్,పాల్వాయి గోపాలకృష్ణ, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

మేళ్ళచెరువు ఆగస్ట్ 6 ప్రభాతవార్త



స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఆదివారం 32వరోజు గ్రామ పంచాయితీ సిబ్బంది సమ్మె శిబిరంలో వివిధ పార్టీల ముఖ్య నాయకులు సాముల జైపాల్‌రెడ్డి, బాణోతు బాబునాయక్, రామలక్ష్మీపురం కోటిరెడ్డి, వట్టెపు సైదులు పాల్గొని మద్దతు పలికారు. సిబ్బందికి భోజన సౌకర్యం కల్పించారు. ఈ సందర్భంగా జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయితీ సిబ ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, వారి సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరారు. ఈసమె ్మ శిబిరంలో అన్నెపంగు వెంకటేశ్వర్లు, పసుపులేటి మ ల్లికార్జున్‌రావు, జనిగె వెంకటేశ్వర్లు, సంకూరి శ్రీనివాసరావు, కోడె సత్యం, చినపంగు కోట య్య, కేతవరపు సైదు లు, సాదా వెంకన్న, అప్పమ్మ, కుమారి, భూలక్ష్మి, మరియమ్మ, వనిత, రాణి, జ్యోతి, సీతమ ్మ, ఉపేందర్, కిర ణ్, నాగరాజు, సైదా,మోషయ ్య, వీరయ ్య, కాశ య ్య, సైదాచారితోపాటు అన్ని గ్రామ పంచాయితీల సిబ్బంది పా ల్గొన్నారు.

## ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు

శాలిగౌరారం 06 ప్రభాతవార్త



తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఆదివారం శాలిగౌరారంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ ఉప్పల సతీష్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ బుడిగె శ్రీనివాసులు, హెడ్ కానిస్టేబుల్ సయ్యద్ నసీరుద్దీన్, కానిస్టేబుళ్లు నాగయ్య, సతీష్, నాయకులు రాములు, గణేష్ పాల్గొన్నారు.

## వైభవంగా మహాసౌర యాగం

జాజిరెడ్డిగూడెం 06 ప్రభాతవార్త



మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామ శివారులోని అఖండ జ్యోతి స్వరూప శ్రీ సూర్యనారాయణ క్షేత్రంలో ఆదివారం మహాసౌర యాగం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున స్వామి వారికి అభిషేకం, అలంకరణ నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు కాకులారపు జనార్ధన్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## ఆలయ పరిరక్షణ జ్యోతి అవార్డ్ అందుకున్న కిరణ్

హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్ట్ 6 ప్రభాతవార్త



మండలపరిధిలోని బూరగడ్డ గ్రామానికి చెందిన యరగాని కిరణ్‌గౌడ్ ఆలయ పరిరక్షణ జ్యోతి అవార్డ్ అందుకున్నట్లు ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ సర్ సివి.రామన్ అకాడమీసేవ సాంస్కృతిక సంస్థ, రుద్రాక్ష వైభవం ఆధ్యాత్మికపీఠం ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవం పురస ్కరించుకొని సికింద్రాబాద్‌లోని హరహర కళాభవన్‌లో ఆలయ పరిరక్షణ జ్యోతి అవార్డ్‌ను ప్రముఖుల చేతుల మీదుగా అందుకున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో 9 రాష్ట్రాల అవార్డ్ గ్రహీతలు పాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థఅధ్యక్షులు విజయ్‌కుమార్, కృష్ణ, చాముండేశ్వరి మహర్షి, జడ్జి బూర్గుల మధుసూదన్, యోగేశ్వరస్వామి, డా.శంకర్‌రావు, మధు, వారణాసి ప్రదీప్, కొండపర్తి నిర్వాహకులు వెంకటేశ్వరరావు, చెనై ్న గౌడసంఘం అధ్యక్షులు గండి సృజన్‌గౌడ్, యరగాని రామస్వామిగౌడ్, యరగాని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్‌లాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలి

హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్ట్ 6 ప్రభాతవార్త

దేశంలో మణిపూర్ లాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాటా ్లడుతూ మణిపూర్‌లో జరిగిన అమానుష ఘటనలకు కారకులను కఠినంగా శిక్షించాలని కోరారు. కేం ద్రంలోని మోడీప్రభుత్వం మణిపూర్ సంఘటనను నిర్లక్ష్యం చేయడం వల్లనే దేశంలో అవమానకరమైన సంఘటనలు చోటు చేసుకున్నాయని అన్నారు. దేశంలోని మహిళలపై దాడులు, అత్యాచారాలు హత్యలు జరుగుతున్నాయని ఆవేదన చెందారు. రానున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో వామపక్ష పార్టీలు కీలకపాత్ర పోషించేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. వామపక్షాల నిర్ణయం దేశంలో కీలకమైన మలుపు తిరుగుతుందని అన్నారు. మతోన్మాదం పేరుతో జరుగుతున్న మారణహోమం ఆపి శాంతియుత లౌకిక ప్రజాస్వామ్యవిధానాల పట్ల మద్దతు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కంబాల శ్రీనివాస్,పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## చుండూరు దళిత మృత వీరులకు ఘననివాళులు

ఆలేరు, ఆగస్టు 6, ప్రభాతవార్త:

ఆలేరు పట్టణ కేంద్రంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద 1991 ఆరు జరిగిన చుండూరు ఘటనలో మారణ హోమం దళితులపై ఊచకోత నిరసనగా 33వవ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, చుండూరు 7 గురి చిత్రపటాలకు ఆదివారం రోజున పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నాయకులు చింతల సాయిబాబా, మాల మహానాడు కన్వీనర్ తుంగ కుమార్, కొత్త కృష్ణ, నర్సింగ్ రావు, మల్లికార్జున్, రమేస్ పాల్గొన్నారు.



## తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు ఆచార్య జయశంకర్

హుజూర్‌నగర్ ఆగస్ట్ 6 ప్రబాతవార్త

హుజూర్‌నగర్ పట్టణ జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 89వ జయంతికార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టౌన్ బిసిసంఘం పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు మాట్లాడుతూ రా ష్ట్ర సాధన కోసం తన చివరి శ్వాస వరకు పోరాడిన వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస ్మరణీయులుగా ఉంటారని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో హుజూర్‌నగర్ జాతీయ సంక్షేమసంఘం నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్, ప్రదాన కార్యదరి ్శ జనిగెల శ్రీనివాస్, రాయల వెంకటేశ్వర్లు, పట్టణ మహిళ అధ్యక్షురాలు గూడెపు దీప, ఉపాధ్యక్షులు చేపూరి నరసింహాచారి, కోలపాటి వెంకటేశ్వర్లు, గడ్డం అంజి, వెంకటరమణ, అమరయ్య పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం

గుర్రంపోడ్, ఆగస్టు 6, ప్రభాతవార్త:

దళితబంధు మరియు బిసి బంధుపై అపోహలను విడాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్‌రెడ్డి తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసిఆర్ దళితులు మరియు కులవృత్తులపై ఆధారపడి జీవనాధారం గడిపే వారిపైన ప్రత్యేక దృష్టి పెట్టారు. కనుమరుగైన వృత్తి నైపుణ్యా లను అమలుపరుచుటకు దళితబంధు, బీసి బంధు వంటి సంక్షేమ కార్యక్రమాలకు అర్హులైనటువంటి వారందరికీ కూడా అందజేయడం జరుగు తుందని ఎటువంటి అపొహలకు గురి కావద్దని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పాల్వాయి గ్రామ పంచాయతీ పరిధిలో ఎంసి కోటిరెడ్డి అభిమాన కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వము ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాలను విడతలవారీగా లబ్దిదారులు అందరికీ అంద జేయడం జరుగుతుందని పార్టీలకు అతీతంగా ఆర్థికంగా వెనుకబడిన కులవృత్తుల వారికి దళితులకు విడతలవారీగా ప్రతి నెల అందజేయడం జరుగుతుందని ఎన్నికల్లో ఇచ్చిన హామీను మాట తప్పకుండా రైతు బాంధవుడుగా కెసిఆర్ రుణమాఫీ ఇచ్చి రైతులను ఆదుకున్నాడని అన్నారు.



త్వరలో జరగబోయే ఎన్నికల్లో కార్యకర్తలు అంతా సముష్టి కృషితో పనిచేసి తిరిగి బిఆర్ఎస్ పార్టీని అధికారులను తీసుకువచ్చి కెసిఆర్‌ని మరోసారి ముఖ్యమంత్రిగా చూడాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు వెంకటాపురం అచ్చాలు, శాలివాహన సంఘం మండల అధ్యక్షులు వెంకటూరం విష్ణు, ఎస్సీ నాయకులు మరాపాక గిరి, గోగు శేఖర్ కార్యకర్తలు బొడ్డుపల్లి జానయ్య, వెంకటాపురం సత్తనారి కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## 32వ రోజుకు చేరిన జిపి కార్మికుల సమ్మె

నాంపల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త



గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా జిపి కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం 32వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి మాట్లా డుతూ గ్రామపంచాయితీ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనం రూ. 19500 ఇవ్వాలని, అర్హులైన జిపి కార్మికులను పంచా యితీ కార్యదర్శులుగా గుర్తించాలని, అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి నరేష్, పల్లేటి హరికృష్ణ, అబ్బన బోయిన వెంకటయ్య, గాదెపాక మరియమ్మ, గంటేల రవి, వంగూరి యాద గిరి, కాటం స్వామి, ఎల్లయ్య, వెంకటయ్య, ఉశయ్య, లక్ష్మణ్, శ్రీశైలం, గణేష్, స్వప్న, హుస్సేన్, పార్వతమ్మ, సబిత, సులోచన, ఈరమ్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నీలగిరిని సుందరవనంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

నల్లగొండ అర్బన్, ఆగస్టు 6 ప్రభాతవార్త



నీలగిరిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి నందనవనంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణం లోని 5వ వార్డులో వివిధ అభివృద్ధి పనులకు ఆయన కొబ్బరికాయ కొట్టి శంఖు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సహకారంతో పట్టణంలో సీసీ రోడ్లు, మురుగు కాలు వలు, పార్కుల అభివృద్ధి, కళాభారతి వంటివి సుమారు రూ. 1000 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యం తో నల్లగొండ పట్టణం ఎంతో వెనుకబడి ఉందన్నారు. నేడు ఎవరూ ఊహిం చని విధంగా కనీవిని ఎరుగని రీతిలో అభివృద్ధి చెందుతుందన్నారు. మరో మూడు నెలల్లో మిగిలిన పనులనీ న్న పూర్తి చేస్తామన్నారు. ఈ కార్య క్రమంలో వార్డు కౌన్సిలర్ పున్న గణేష్, వట్టిపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా యుద్ధనౌక గద్దర్ మృతికి సిపిఐ జిల్లా సమితి సంతాపం

నల్లగొండ అర్బన్, ఆగస్టు 6 ప్రభాతవార్త

పీడిత ప్రజల వైపు నిలబడి ప్రజా ఉద్యమాలు నిర్వహించి అనేక అక్రమ కేసులు నిర్బంధాలు ఎదుర్కొన్న ప్రజా యుద్ధనౌక గద్దర్ మృతికి సిపిఐ జిల్లా సమితి కార్యదర్శి నెల్లికంటి సత్యం సంతాపం తెలియజేస్తూ విప్లవ జోహార్లు తెలియజేశారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

చండూరు,6ఆగష్టు,ప్రభాతవార్త:



చండూరు జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన 1997-98 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వ హించారు. ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకుని,నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. నాడు చదవు చెప్పిన గురువులు ప్రిన్సిపాల్ నర్సింహా ఒడ్డి పరమేశం, నరసింహ, నారాయణరెడ్డి మల్లారెడ్డి, భారతమ్మలను ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడంతో పాటు తమ బ్యాచ్‌లో ఎవరికైనా ఆపదవస్తే అంతా కలిసి ఆదు కోవాలని నిర్ణయించారు. ఆటపాటలతో ఆనందంగా గడిపారు. కార్య క్రమంలో పూర్వ విద్యార్థులు మారెడ్డి నర్సిరెడ్డి, కారింగు రాజు,తిరుమణి శ్రీను, బొమ్మ నరసింహ, రాహుల్,చిలుకూరి చంద్రశేఖర్, గంట సత్యనారాయణ, కిరణ్‌కుమార్, ఇతర పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా స్నేహితుల దినోత్సవం

చండూరు,6ఆగష్టు,ప్రభాతవార్త:



చండూరు మున్సిపాలిటీ కేంద్రంలో స్నేహితుల దినోత్సవం కార్యక్రమం ఆదివారం వాకర్స్ కమిటి అధ్యక్షుడు డాక్టర్ నాగిళ్ల నరసింహ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్‌చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కేసాని కరుణాకర్‌రెడ్డి, కారింగు రామ్మూర్తి ,వాస రాంబాబు,తాడిశెట్టి వెంకన్న, పందుల సత్యం ,హైమత్, నకిరేకంటి వెంకన్న,గంట శ్రీను, మాధగోని ఆంజనేయులు, మాధగోని ప్రతాప్, పున్న సైదులు, నర్సింగ్ నరసింహ, సోము, కృష్ణయ్య,తదితరులు పాల్గొన్నారు.




## మృతుడి కుటుంబ సభ్యులకు పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయం

మర్రిగూడ, ఆగస్టు 6 ప్రభాతవార్త



మండల పరిధిలోని తిరుగండ్లపల్లి గ్రామానికి చెందిన శాలువోజు చారి గత నెలలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆయనతో పాటు పదవ తరగతి కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం మృతుని కుటుంబానికి రూ. 81 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్య క్రమంలో రామాచారి, సిద్దాపురం జంగయ్య, మల్‌రెడ్డి సందీప రెడ్డి, నల్ల రమేష్, మహ్మద్ అబ్దుల్ రజాక్, మధుసూదన్‌రెడ్డి, వెంకటేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

మర్రిగూడ, ఆగస్టు 6 ప్రభాతవార్త



గత మూడు రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని యరుగండ్లపల్లి గ్రామానికి చెందిన సిలివేరు ముత్తయ్య, పుల్లమ్మ దంపతులు శుక్రవారం మర్రిగూడ నుండి ద్విచక్రవాహనంపై స్వగ్రామానికి వస్తుండగా వెనుక నుండి వచ్చిన డిసిఎం వాహనం ఢీకొనడంతో ఇద్దరు తీవ్రంగా గాయపడడంతో మర్రిగూడ ఎస్ఐ కె. రంగారెడ్డి గాయపడిన క్షతగాత్రులను అంబులెన్స్‌లో మాల్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. పరిస్థితి విషమంగా వారిని హైద్రాబాద్‌లోని ఉస్మానియాకు తరలించారు. ఈ క్రమంలో తీవ్రంగా గాయపడిన పుల్లమ్మ శనివారం మృతి చెందగా ఆదివారం ఆమె భర్త ముత్తయ్య(62) సైతం చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యుల ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. రెండు రోజుల వ్యవధిలో భార్యాభర్తలిద్దరు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## మంగాపురం వాసికి డాక్టరేట్

వేములపల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త



మండలంలోని మంగాపురం గ్రామానికి చెందిన మద్దిరాల మోహన్‌రెడ్డికి డాక్టరేట్‌ను కాకతీయ యూనివర్సిటీ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ పి. మల్లారెడ్డి ప్రకటించినట్లు మోహన్‌రెడ్డి తెలిపారు. రీజనల్ మూవెంట్స్ అండ్ ఓటింగ్ బిహేవియర్-ఎ-స్టడీ ఇన్ నిజామాబాద్ డిస్ట్రిక్ట్' అనే అంశంపై కెయూ రాజనీతి శాస్త్ర విభాగ అధిపతి ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రారెడ్డి పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేశారు. వేములపల్లి మండలం సల్కునూరు సమీపంలోని ప్రైవేటు పాఠశాలలో పదవ తరగతి విద్యను పూర్తిచేసి మిర్యాలగూడ పట్టణంఓ జెఎంరెడ్డి, శాంతినికేతన్ కళాశాలల్లో ఇంటర్, డిగ్రీ, పిజి పూర్తిచేసిన మద్దిరాల మోహన్‌రెడ్డికి డాక్టరేట్ లభించడం పట్ల కుటుంబ సభ్యులు, గ్రామ, మండల ప్రజలు, మిత్రులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలియజేసి ఆనందం వ్యక్తం చేశారు.

# యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయంలో భక్తుల రద్దీ





యాదగిరిగుట్ట, ప్రభాతవార్త : ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆదివారం సెలవు దినం కావడంతో రాష్ట్ర నలుమూలల నుండి స్వామివారి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కొండపైన నిత్య కళ్యాణం, కొండ కింద సత్యనారాయణ వ్రత మండపము, పుష్కరిణి కళ్యాణకట్ట ప్రాంతాలలో భక్తులతో నిండిపోయాయి. స్వామి వారి సర్వదర్శనానికి సుమారు రెండు నుంచి మూడు గంటల సమయం పట్టగా ప్రత్యేక దర్శనానికి ఒక గంట పట్టింది కొండపైన ఆలయ పురవీధులు భక్తులతో కిటకిటలాడాయి. ఈ క్రమంలో భక్తులకుఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# బీర్ల అయిలయ్య కబడ్దార్ ...!



-నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడు ..

-దళిత బంధులో లంచం తీసుకున్నామని నిరూపించు

-నేను తడిబట్టలతో ఏ దేవుడి ముందుకన్నా వచ్చి క్షమాపణ కోరుతా ..?

-తొలి వెలుగు రిపోర్టర్ రఘు మీద నాకు మంచి అభిప్రాయం ఉంది..

-ఒక భూకబ్జాదారుడి మాటలు విని తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్నారు..

-తొలి వెలుగు రిపోర్టర్ రఘు పూర్తి స్థాయిలో నిజనిజాలను తెలుసుకోవాలి

-బీర్ల అయిలయ్య దమ్ముంటే నా సవాల్ స్వీకరించు ..

-ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త : బీర్ల అయిలయ్య కబడ్దార్ అంటూ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల అయిలయ్యపై నిప్పులు చెరిగారు ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి. ఆదివారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. దళిత బంధు విషయంలో లబ్ధిదారుల నుండి ఆలేరు ఎమ్మెల్యే లంచం తీసుకుందని తొలి వెలుగు ఛానల్ రిపోర్టర్ రఘుతో కలిసి తప్పుడు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. తొలివెలుగు ఛానల్ రిపోర్టర్ రఘు కూడా ఒక భూకబ్జాదారుడితో కలిసి నిజనిజాలను పూర్తిగా తెలుసుకోకుండా తప్పుడు ప్రచారాలను ప్రసారిస్తున్నారని, రఘు అంటే ఒక మంచి అభిప్రాయం ఉందని ఇటువంటి పనులు చేసే ముందు పూర్తిగా నిజనిజాలు తెలుసుకుని వార్తలను ప్రసారించాలని సూచించారు. మురిపిరాల గ్రామంలో 56 మంది లబ్ధిదారులకు దళితబంధు ఇప్పించామని, ఇదే లబ్ధిదారులను ఎవరన్న లంచం అడిగితే చెప్పుతో కొట్టండని చెప్పానని, నేను మాట్లాడిన వీడియోలు సైతం పాత్రికేయుల వద్ద ఉన్నాయని అన్నారు. నా 30 ఏండ్ల రాజకీయ భవిష్యత్తులో ప్రతి పక్ష పార్టీలు అయినా, కమ్యూనిస్టులైనా ఏ పార్టీ అయినా ఆరోపణలు చెయ్యలేదని, గొంగిడి కుటుంబం అంటేనే నిజాయతీ కలిగిన కుటుంబం అని ప్రతి ఒక్కరికి తెలుసునని అన్నారు. బీర్ల అయిలయ్య నీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే బూడిద భిక్షమయ్య గౌడ్ ఉన్నప్పుడే నీ మీద ఎన్నో కేసులు ఉన్నాయని అటువంటి నువ్వు ఇప్పుడు సీరంగ నీతులు పలుకుతున్నావని, జూటా మాటలు మాట్లాడుతున్నావని, అదే నేను నీ చరిత్ర బయటకు తీస్తే నీ బతుకు బట్టబయలవుతుందని హెచ్చరించారు. అయిలయ్య మీద ఎన్నో అవినీతి ఆరోపణలు ఉన్నాయని, నేను కాంగ్రెస్ పార్టీలో 20 సంవత్సరాలు పనిచేశానని, 11 సంవత్సరాలు యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా కొనసాగానని అప్పటి నుండి ఇప్పటి వరకు నాపై ఎటువంటి మచ్చ లేదని అన్నారు. బీర్ల అయిలయ్య ఖబర్దార్ .. నీ కాంగ్రెస్ కార్యకర్తలను బెదిరిస్తున్నావంటా .. అలా ఎవరి మీద పడితే వాళ్ళ మీద నోరు పారేసుకుంటే నాలుక చీరేస్తాం జాగ్రత్త అని హెచ్చరించారు. సేవా కార్యక్రమాల ముసుగులో నా అంబులెన్స్ ద్వారా ఉచిత సేవలు అంటూ చెప్పుకుని తిరుగుతూ నీ అంబులెన్స్‌లో వ్యాధిగ్రస్తులను, రోగ పీడితులను ఎక్కించుకుని ప్రభుత్వ ఆసుపత్రికి కాకుండా ప్రైవేటు ఆసుపత్రికి తీసుకుని వెళ్ళి ప్రైవేటు ఆసుపత్రి యాజమాన్యం దగ్గర కమీషన్లు తీసుకోవడం నిజాం కాదా అని ప్రశ్నించారు. ఈ మాట నేను అంటున్నది కాదని, సొంతం నీ సామాజిక వర్గానికి చెందిన వాడే .. సొంత నీ అల్లుడు అయిన శివ అనే వ్యక్తి సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేశాడని అన్నారు. ఇటువంటి అంబులెన్స్ మోసాలు జరగకూడదనే మా ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరి అంబులెన్స్‌లు మంజూరు చేయించారని అన్నారు. ఎమ్మెల్యే గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి వద్దకు అనారోగ్యంతో బాధపడుతున్నామని ఇంటి తలుపు తట్టిన సుమారు 150 మంది వరకు ఒక్కొక్కరికి రూ.2.5లక్షల నుండి రూ.5లక్షల వరకు ఆర్థిక సహాయం చేసిందని, అనేకసార్లు వ్యాధిగ్రస్తులను నిజాం ఆసుపత్రికి తరలించి ఉచితంగా వైద్యం చేయించిందని అన్నారు. అర్ధరాత్రి సమయాల్లో సైతం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకురాలి అన్నారు. ఆత్మకూరు మండలంలో బున్యాదిగాని కాలువను మీ పార్టీకి చెందిన కాంట్రాక్టర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి వదిలి వెళితే రైతుల బాధలు చూడలేక మా సొంత డబ్బులతో రూ.70లక్షల వ్యయంతో బున్యాదిగాని కాలువకు వెచ్చించామని అన్నారు. ఒక స్వచ్ఛంద సంస్థ ఆసుపత్రిని పెడతామని ముందుకు వస్తే ఆ ఆసుపత్రిని తుర్కపల్లిలో కట్టించేలా చేసి, మా వంతు సహాయంగా కోటి రూపాయలు ఖర్చు చేశామని, ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం ఉన్నాయని అన్నారు. బీర్ల అయిలయ్య నా సవాల్ స్వీకరించాలని .. నేను గత 5 రోజుల వరకు అమ్మవార్లకు ఛండీయాగం చేశానని అదే అమ్మవారి సాక్షిగా నేను దళితబంధు పథకంలో ఎటువంటి లంచం తీసుకోలేదని చెప్పారు. తీసుకున్నానని బీర్ల అయిలయ్య నిరూపిస్తే తడి బట్టలతో కాంగ్రెస్ నాయకులు చెప్పిన ఏ దేవుడి వద్దకైనా వచ్చి క్షమాపణలు చెప్పుతామని లేదంటే బీర్ల అయిలయ్య చెప్పాలని అన్నారు. తొలి వెలుగు ఛానల్ రఘు కూడా 720లో ఉన్న భూకబ్జాలపై, భూ దందాలపై ఆరా తీయాలని సవాల్ చేశారు.

# గద్దర్ మృతి పట్ల ప్రభుత్వ విప్ గొంగిడి సునీత సంతాపం



యాదగిరిగుట్ట, ప్రభాతవార్త : ప్రముఖ కవి, ప్రజా గాయకుడు గద్దర్ మృతి పట్ల ప్రభుత్వ విప్ మరియు ఆలేరు శాసనసభ్యురాలు గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గద్దర్‌గా పేరొందిన విఠల్ కవిగా, గాయకుడిగా ఆటపాటలతో లక్షలాది మంది అభిమానాన్ని సంపాదించుకున్నారని, ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చిన గొప్ప వ్యక్తి అని విప్ పేర్కొన్నారు. గద్దర్ అకాల మరణం తెలంగాణ సమాజానికి తీరని లోటని, వారి కుటుంబ సభ్యులకు విప్ సునీత మహేందర్‌రెడ్డి తన ప్రగాఢ సంతాపం, సానుభూతిని తెలిపారు. గద్దర్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.

# అమృత్ భారత్ రైల్వే అభివృద్ధిలో రాయగిరి రైల్వే స్టేషన్

## -రూ.24కోట్ల నిధులతో అభివృద్ధి పనులు



భువనగిరి/యాదగిరిగుట్ట, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా చేపట్టిన అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద 508 రైల్వే స్టేషన్లను రూ.2,079,29 కోట్ల ఖర్చుతో చేపట్టిన అభివృద్ధి పనులకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ ద్వారా శంకుస్థాపన చేశారు. దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని తెలంగాణలో 21 రైల్వే స్టేషన్లలో అభివృద్ధి పనులు చేయడానికి నిర్ణయించగా అందులో యాదాద్రి భువనగిరి జిల్లాలోని రాయగిరి రైల్వే స్టేషన్ అభివృద్ధికి రూ.24 కోట్లు కేటాయించారు. ఈ సందర్భంగా రైల్వే అధికారులు రాయగిరి రైల్వే స్టేషన్‌లో ప్రధానమంత్రి వర్చువల్ ద్వారా ప్రారంభించిన అభివృద్ధి పనుల కార్యక్రమాన్ని వీక్షించడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ, బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ.. రైల్వే స్టేషన్లలో అభివృద్ధితో



ప్రయాణికులకు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటుతోపాటు, రైళ్ల సకాలంలో రావడం, ప్రయాణికులను తమ తమ గమ్యాలకు సురక్షితంగా చేర్చడం జరుగుతుందని, అన్ని రంగాలలో దేశం అభివృద్ధి సాధించాలని లక్ష్యంతో ప్రధానమంత్రి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. అనంతరం నరేంద్ర మోడీ చిత్రపటానికి బూర నర్సయ్య గౌడ్, గూడూరు నారాయణరెడ్డి పార్టీ నాయకులు నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హరిశంకర్ గౌడ్, పడాల శ్రీనివాస్, దాసరి మల్లేశం, పార్టీ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

# అర్బన్ హెల్త్ సెంటర్లను ఏర్పాటు చేయాలని మంత్రి హరీష్‌రావుకు విన్నవించిన ఎమ్మెల్యే



కోదాడ రూరల్, ఆగస్టు 6 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ముఖద్వారంగా జాతీయ రహదారిపై ఉన్న కోదాడ నియోజకవర్గ అభివృద్ధిపై అసెంబ్లీ సమావేశాల్లో ఆదివారం ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ప్రస్తావించారు. కోదాడ మున్సిపాలిటీలో విలీనమైన గ్రామాల్లో ప్రైమరీ అర్బన్ హెల్త్ సెంటర్లను మంజూరు చేయాలని మంత్రి హరీష్‌రావుకు విజ్ఞప్తి చేశారు. కోదాడ పెద్ద చెరువుతో పాటు కొమరబండ చెరువును పర్యాటక కేంద్రంగా మార్చాలని మంత్రి కెటిఆర్‌కు విజ్ఞప్తి చేశారు. నిధులు మంజూరు చేసి ఈ రెండు చెరువులను అభివృద్ధి చేయాలని, మంత్రి కెటిఆర్ కోదాడ పట్టణాన్ని దత్తత తీసుకోవాలని ఆయన సభలో విజ్ఞప్తి చేశారు. దీంతో పాటు కోదాడ 30 పడకల ఆసుపత్రిని తన అభ్యర్థన మేరకు 100 పడకల వైద్యశాలగా మార్చిన ముఖ్యమంత్రి కెసిఆర్‌కు సభాముఖంగా కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా కోదాడ ప్రాంతం నుండి క్రీడా రంగంలో గుర్తింపు పొందిన క్రీడాకారులు ఉన్నారని, క్రీడాకారుల సౌకర్యార్థం మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు. కోదాడ నియోజకవర్గ అభివృద్ధిపై అసెంబ్లీలో ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ ప్రస్తావించిన ప్రతిపాదనలకు మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్ స్పందించి చెరువుల సుందరీకరణ, స్టేడియంను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.